సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
బుధవారం, 21 జనవరి 2026
పేజీలు 17







- నిత్యం రహదారికి అడ్డంగా వాహనం పెట్టి
- పైశాచిక ఆనందంలో మునిగితేలుతున్న వైనం
- ఇదేమని ప్రశ్నిస్తే బెదిరింపుల పర్వం

# ట్రెజరీ నియంతా మజాకా

తన డాంబీరకాన్ని ప్రదర్శించడం కోసం ప్రత్యేక వాహనంలో వస్తూ ఆ వాహనాన్ని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో అడ్డుపెట్టి పలువురకు అంతరాయం (ఇబ్బందులు) కలుగజేస్తూ పైశాచిక ఆనందం పొందుతునడం పట్ల స్థానికులు సైతం తీవ్ర ఆక్షేపణలు వ్యక్తం చేయడమే తప్ప ఏమి ప్రశ్నించలేని నిస్సహాయ స్థితిలో ఉండే పరిస్థితి అక్కడ నెలకొంటుంది. దీంతో వివిధ పనుల కోసం వచ్చిన ప్రజలు ఉద్యోగులు ఆయా కార్యాలయాలకు వెళ్లాలంటే ఆ వాహనం అడ్డుగా పెట్టడంతో తీవ్ర ఇబ్బందులు గురయ్య పరిస్థితి ధర్మవరం తాసిల్దార్ కార్యాలయంలో నిత్యం చోటుచేసుకుంటున్న పరిస్థితి.

**ఆయనంటే హడల్... :** ట్రెజరీ నియంత అంటేనే జనం హడలి పోయే పరిస్థితి ధర్మవరంలో చోటు చేసుకుంటోందన్న విమర్శలు ప్రజల్లో లేకపోలేదు. ఎవరైనా ఇదేమని ప్రశ్నిస్తే భౌతిక దాడులు సైతం దిగుతారన్న భయం ఇక్కడ లేకపోలేదు. ఆయన చేసే ఉద్యోగం సీనియర్ అసిస్టెంట్ అయినా ఆ ఉద్యోగం తగిన న్యాయం చేస్తున్నారన్న దాఖలాలు మచ్చుకైనా కనిపించదని

02

**తన ఉద్యోగ స్థాయిని మరిచి రాజకీయ నాయకుల్లా మసలకుంటూ అధికార కూటమి ప్రభుత్వం అండ చూసుకొని ఓ ట్రెజరీ నియంత రెచ్చిపోతున్నారు. ఇటీవల అసోసియేషన్ పదవిని దక్కించుకున్న మదంతో మరింత ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆ శాఖ వర్గాల ద్వారా తెలుస్తోంది. అటు అధికార అండ బలం, ఇటు అసోసియేషన్ అండ తోడు కావడంతో మరింత రెచ్చిపోతున్నారు. అన్ని రకాల అండదండలు ఉన్నాయన్న ధైర్యంతో నోటికి చేతికి పని చెబుతూ ఆ అసోసియేషన్ కే తలవొంపులు తీసుకు వస్తున్నాడు అన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఈయన చేష్టలకు సొంత శాఖ అధికారులు సిబ్బంది కాకుండా స్థానిక ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు గురయ్యే పరిస్థితి ధర్మవరం తహసిల్దార్ కార్యాలయ ఆవరణంలో నిత్యం చోటు చేసుకుంటుండడం పలువురిని విస్మయానికి గురి చేస్తోంది.**

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్



## లక్ష్యాల సాధనకు శాఖల సమన్వయం కీలకం

### జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**పుట్టపర్తి, మేజర్ న్యూస్:** ప్రజాసేవల్లో నాణ్యత, వేగం పెరగాలని, జిల్లా అభివృద్ధి లక్ష్యాల సాధనకు శాఖల సమన్వయం కీలకమని, ఆ దిశగా బాధ్యతాయుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, డీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు, ఆర్డబ్ల్యూఎస్ డీఈఈలు, ఏఈఈలు, డీడబ్ల్యూఎంఏ ఏపీడీలు, ఏపీఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్ని శాఖలకు సంబంధించి పీజీ ఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్ లేకుండా గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రజలు పెట్టే ప్రతి అర్జీకి బాధ్యతతో స్పందిస్తూ నమ్మకం కలిగించే విధంగా పనిచేయాలని సూచించారు. జిల్లాకు సంబంధించి వెలువడుతున్న ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించి, వాస్తవాలను

మిగతా 2లో

## బీసీ హాస్టల్స్ వర్కర్ల పోస్టుల భర్తీలో అక్రమాలు !

- **పోస్టులను కట్టబెట్టింది అధికార ప్రజాప్రతినిధుల సిఫార్సులకా ?డబ్బులు ఇచ్చిన వారికా ?**
- **ఎస్ఆర్ఆర్ ఏజెన్సీ ద్వారా పదుల సంఖ్యలో వర్కర్ల పోస్టుల భర్తీ**
- **ఇప్పటికే విధుల్లోని చేరిన వర్కర్లు**
- **దర్యాప్తు సంస్థలతో..విచారణ జరిపిస్తే.. అక్రమాలు వెలుగులోకి ?**

**అనంతపురము రూరల్ మేజర్, న్యూస్ :** అనంతపురము జిల్లాలోని బీసీ సంక్షేమ హాస్టళ్లలో ఖాళీగా ఉన్న వర్కర్ల పోస్టులను అక్రమాలు చోటు చేసుకున్నాయి. అర్హతలు.. నిబంధనలు ఏమి లేకుండా.. థర్ట్ పార్టీ ఏజెన్సీ ద్వారా వర్కర్ల పోస్టులను లక్షలాది రూపాయిలు డబ్బులు ఇచ్చిన వారికి.. అధికార పార్టీ ముఖ్య ప్రజాప్రతినిధులు అండ ఉన్న వారికే పోస్టులు కట్టబెట్టినట్లు సమాచారం. వివరాల్లోకి వెళ్లితే. గత కొన్ని సంవత్సరాలుగా జిల్లాలోని బీసీ సంక్షేమ వసతి గృహాలల్లో కుక్, కమాటి, వాచ్మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత.. ఈ ఖాళీ పోస్టుల భర్తీకి .. అప్కస్ విధానంను పక్కన పెట్టి..ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా.. ఎస్ఆర్ఆర్ ఏజెన్సీకి పోస్టుల భర్తీ అప్పగించింది. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు హాస్టల్లో దాదాపు 20 నుంచి 22 ఖాళీ పోస్టులు

మిగతా 3లో

## బిటిపి పనులు పూర్తి చేసి ప్రజల రుణం తీర్చుకుంటా..



**కళ్యాణదుర్గం మేజర్ న్యూస్ :** రెండు నియోజకవర్గాల ప్రజల కలలను నెరవేర్చేందుకు బి టి పి పనులను పూర్తిచేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల రుణం ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. బీటీపీ కాలువ పనులను ఒంటిమిది, బోరంపల్లి, పోబ్బర్లపల్లి ప్రాంతాలలో ఎమ్మెల్యేలు సురేంద్రబాబు, కాల్వ శ్రీనివాసులు పరిశీలించారు. పట్టణంలోని ప్రజా వేదికలో ఇద్దరు ఎమ్మెల్యేలు కలయికతో ప్రజా వేదిక రెండు నియోజకవర్గ రైతులు ప్రజలతో కలకలలాడింది. ప్రజా వేదికలో ఎమ్మెల్యే సురేంద్ర బాబు, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, మాట్లాడుతూ.... గత వైసిపి ప్రభుత్వం పనిచేయలేక కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. రాయలసీమకు వైయస్ జగన్మోహన్ రెడ్డి ద్రోహం చేశాడని వారు మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి, 25 సంవత్సరాలు వెనక్కి అభివృద్ధిని నెట్టిన ఘనత వైయస్ జగనే కాదా? అంటూ విమర్శలు గుప్పించారు. పార్టీలకు అతీతంగా అన్ని కులాలకు చేయితన అందిస్తానని, ఎన్నో ఏళ్ల రెండు నియోజకవర్గాల ప్రజల కలలను పూర్తి చేయడానికి శక్తివంతునీయ లేకుండా పని

04

- **ఇద్దరు ఎమ్మెల్యే కలయికతో కళకళలాడిన ప్రజా వేదిక...**
- **రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన వైయస్ జగన్..**
- **బీటీపీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యేలు కాలవ, సురేంద్రబాబు**
- **ఎమ్మెల్యేలకు ఘన సన్మానం చేసిన రెండు నియోజకవర్గాల ప్రజలు..**
- **ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభిరుద్ధి చేస్తాం... ఎమ్మెల్యేలు కాలవ , సురేంద్రబాబు..**



## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

## అందేలా జీఓలు అమలు కావాలి...

### ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

**శింగనమల, మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జీఓల అమలుపై సబార్డినేట్ లెగిస్లాషన్ కమిటీ చైర్మన్ తోట త్రిమూర్తులు అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హాజరయ్యారు. ఆమెతో పాటు ఎమ్మెల్యేలు కన్నాలక్ష్మీ నారాయణ, దగ్గుబాటి వెంకట కృష్ణ రెడ్డి,భాను ప్రకాశ్ , నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రామ్భూపాల్ రెడ్డి,పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్లు హాజరుకావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, మెడికల్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్కు సంబంధించిన జీఓ ఎం.ఎస్ నెం.127, జీఓ ఎం.ఎస్ నెం.311 ,జీఓ ఎం.ఎస్ నెం.85 అమలుపై సమీక్షా సమావేశం నిర్వహిం చడం జరిగింది. ఈ సమావేశంలో ఆయా జీఓల అమలు స్థితిగతులు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్య శాఖ పథకాల

మిగతా 2లో

## ఎమ్మెల్యే సురేంద్రబాబును కలిసిన ఏజీపీ పార్థసారథి



కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం కోర్టులో ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా నియమితులైన పార్థసారథి చౌదరి ఎమ్మెల్యే సురేంద్రబాబును వారి నివాసంలో నరసింహులు, మధు, ప్రభాకర్, రమేష్ చౌదరి, సురేష్ చౌదరి, నరసింహారెడ్డి తదితరులు కలిశారు. అనంతరం నూతన ప్రభుత్వ సహాయ న్యాయవాదుల నియమితులైన పార్థసారథి ఎమ్మెల్యే సురేంద్రబాబు కృతజ్ఞతలు తెలిపి, ఎమ్మెల్యేను ఘన సన్మానం చేశారు.

## రథసప్తమి వేడుకలకు ఎమ్మెల్యే సురేంద్రబాబును ఆహ్వానించిన కమిటీ సభ్యులు



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం జనవరి నెల 25 తేదీన, మాఘమాసంలో శ్రీ వెంకటేశ్వర స్వామి రథసప్తమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సురేంద్రబాబును వెంకటేశ్వర ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. అనంతరం రథసప్తమి పోస్టర్లను ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఆలయ కమిటీ విడుదల చేశారు.

## సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్‌ను అభినందించిన డీఎల్‌డిఓ నాగేశ్వర రావు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : తమ విధులు పట్ల, తమకిచ్చిన బాధ్యత పట్ల సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్ అత్యంత సమర్థంగా విధులు నిర్వహిస్తున్నట్లు డియల్ డిఓ నాగేశ్వరరావు ప్రశంసించారు... ఈ సందర్భంగా రెండు రోజుల క్రితం డిఎల్‌డివో ఆకస్మిక తనిఖీలో భాగంగా వచ్చిన రికార్డులను పరిశీలించిన వెంటనే సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దాస నాయక్ పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా జీఓలు అమలు కావాలి...

▸▸ మొదటి పేజీ తరువాయి



పురోగతిపై విస్తృతంగా చర్చించాము. ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే శ్రావణి శ్రీ పలు సూచనలు, అభిప్రాయాలను వెల్లడించడం జరిగింది. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా జీఓల అమలును పటిష్టంగా చేపట్టాలని సూచించారు.

## అవార్డు గ్రహీత కొప్పల వెంకటరమణకు అభినందనలు

### ఘనంగా సన్మానించిన ఎస్కేయూ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య సుధాకర్ బాబు



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : పెనుకొండలోని సాహితీ గగన్?మహల్ ట్రస్ట్ ప్రదానం చేయనున్న స్వచ్ఛంద సేవా పురస్కారం అందుకోబోతున్న సందర్భంగా మంగళవారం ఎస్.కె. యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుధాకర్ బాబు స్వయంగా శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహం తో పాటు, అనాథ, అంధ బాలికలకు నిరంతరం అందిస్తున్న స్వచ్ఛంద సేవలకు గుర్తింపుగా ఈ నెల 24వ తేదీన పెనుకొండలో స్వచ్ఛంద సేవా పురస్కారం అందుకోనున్న సందర్భంగా కొప్పల మీనాక్షమ్మ సమ్మిళిత వికాస కేంద్రం వ్యవస్థాపకులు రవికాంత్ రమణ ని వారి వికాస కేంద్రంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సుధాకర్ బాబు అనాథ, అంధ బాలికల కోసం వికాస కేంద్రానికి రూ. 5,116 విరాళంగా అందించారు. ఆయన పిల్లలను ఉద్దేశించి ప్రసంగించి, వారితో ఆత్మీయంగా సంభాషించి ప్రోత్సహించారు. ఈ అభినందన కార్యక్రమంలో పద్మశ్రీ ఘంటసాల ట్రస్టీ జి.వి. రామయ్య, విద్యుత్ శాఖ రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కోమలపాటి సుధాకర్ మరియు రామ్స్ క్లాసిక్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు రామంజి పాల్గొన్నారు.

## రైళ్ల నిర్వహణలో భద్రతకే.. తొలి ప్రాధాన్యం ..

### -సీమలో రైల్వే జీఎం ఎస్ కే. శ్రీవాస్తవ భద్రతా తనిఖీలు...

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: రైళ్ల రాకపోకల నిర్వహణలో,భద్రత,సమయ పాలనలకే తొలి? ప్రాధాన్యం ఇవ్వాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ అన్నారు. ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వేజోన్ లో ఉన్న అనంతపురం,ఉమ్మడి కర్నూలు జిల్లాలోని గుంతకల్లు డివిజన్ పరిధిలో ఉన్న బళ్ళారి–గుంతకల్లు–డోన్–నంద్యాల సెక్షన్ లో మంగళవారం ఆయన తన కీలకవిభాగాలకు చెందిన ప్రధానాధిపతులు పద్మజ, కె.వి.రమణారెడ్డి, బ్రిజ్ మోహన్ మీనా, రణధీర్ రెడ్డి, డిజిఎం శ్రీనివాస్ మల్లాది, పలువురు జోనల్ ఉన్నతాధికారులు, గుంతకల్లు డిఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తాలతో కలిసి విస్తృతతనిఖీలు నిర్వహించారు. రైళ్ల కార్యకలాపాల నిర్వహణ భద్రత, సమయ పాలనలను దృష్టిలో ఉంచుకొని నిబద్ధతతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈసందర్భంగా రైల్వే స్టేషన్ లోని విఐపి లాంజ్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భద్రతా సెమినార్ లో రైల్వే లోకో, ట్రాఫిక్ రన్నింగ్ విభాగాలకు చెందిన లోకో పైలట్లు, సహాయ లోకో పైలట్ లు,ట్రైన్ మేనేజర్ లతో అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. .రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని



ఆయన వక్కాణించారు. భద్రతా మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు ఆయన ఎస్ పి ఎంఆర్ వి, ఏఆర్ టి, క్రూలాబీలను తనిఖీలు చేసి పనితీరును పరిశీలించారు. అలాగే బళ్ళారి–గుంతకల్లు– డోన్–నంద్యాల సెక్షన్ లలో తనిఖీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అదనపు డి ఆర్ ఎం సుధాకర్, డివిజనల్ అధికారులు డాక్టర్ శ్రావణ్ కుమార్, మనోజ్,జిబివిఎస్ శ్రీనివాస్,కె.శ్రీనిభాస్, సి.వీరయ్య,ఆర్ నాగేశ్వరరావు, మణి కుమార్, సంతోష్ కుమార్, జితేంద్ర కుమార్, డివిజన్ కు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిఎం ప్రత్యేక స్పెషల్ రైలుకు ప్రత్యేకంగా బళ్ళారి–గుంతకల్లు మధ్య లోకో పైలట్లుగా డి. జాన్ రాజేష్, జితేంద్ర కుమార్,టిఎంఆర్ గా షేక్ సుభానుల్లా, గుంతకల్లు–డోన్–నంద్యాల మధ్య లోకో పైలట్ లుగా యు.శ్రీధర్, డిసి.మహాత్, టిఎంఆర్ గా మస్తాన్ వలీలు విధులు నిర్వహించారు.

## లక్ష్యాల సాధనకు శాఖల సమన్వయం కీలకం

▸▸ మొదటి పేజీ తరువాయి

స్పష్టంగా ప్రజలకు తెలియజేయడం ద్వారా సానుకూల ప్రజాభిప్రాయం పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారుల సామర్థ్యాభివృద్ధికి ఐ–గాట్ కర్మయోగి ప్లాట్?ఫాం ద్వారా శిక్షణ కోర్సులను పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీ, డీడబ్ల్యూఎంఏ, ఆర్?డబ్ల్యూఎస్ శాఖలకు సంబంధించి జనవరి 24న నిర్వహించనున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే మన పల్లె -- మన నీరు, జల్ సంచయ్ జన భాగిదారి 2.0 కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. గ్రామాలలో నిర్మించిన కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్సులు పూర్తిస్థాయిలో వినియోగంలో ఉండేలా పర్యవేక్షణ పెంచాలని, జల్ జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందేలా పనులు వేగవంతం చేయాలన్నారు. భూమి సమస్యల పరిష్కారానికి చేపట్టిన రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ద్వారా ఎన్ని దరఖాస్తులు అందాయి, ఎన్ని పరిష్కరించారన్న వివరాలను మండల, డివిజన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించి ప్రజల నుండి అందిన ఫిర్యాదులను నాణ్యతగా పరిష్కరించాలన్నారు.

పట్టాదారు పాస్‌బుక్‌ల పంపిణీ, సవరణలు, డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. జీఎస్?డబ్ల్యూఎస్ పరిధిలో బయోమెట్రిక్ హాజరు ఇన్–అవుట్ తప్పనిసరిగా అమలు చేయాలని, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే -- ఎఫ్‌బీఎంఎస్ ను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం ఖచ్చితంగా నిర్వహించాల న్నారు. పౌరుల ఈ–కేవైసీ ప్రక్రియను వేగవంతం చేసి అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, కౌశలం వర్క్ ఫ్రమ్ హోమ్ బ్యాలెన్స్ సర్వేను సమయపాలనతో పూర్తిచేయాలన్నారు.

## ట్రెజరీ నియంతా మజాకా...

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆ శాఖ వర్గాలే పేర్కొంటున్నాయి. కార్యాలయానికి ఎప్పుడు వస్తాడో ఎప్పుడు పోతాడో అడిగే ధైర్యం కార్యాలయంలో ఉన్నతాధికారికి సైతం లేదన్నది జగమెరిగిన సత్యం. దీంతో ఆ ట్రెజరీ నియంత ఆడిందే ఆట పాడిందే పాటగా ఆ కార్యాలయం తయారైందన్న విమర్శలు ఉమ్మడి అనంత జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి.

**ప్రశ్నిస్తే బెదిరింపులే... :** ట్రెజరీ నియంత పేరు చెబితేనే అటు జనం ఇటు ఆ శాఖలోని కొందరు అధికారులు సిబ్బంది అదలెత్తిపోయే పరిస్థితి నెలకొంది. ఆ శాఖతో మిగిలిన అన్ని వర్గాల శాఖలకు అనుబంధం తప్పనిసరి. వివిధ పనులు (బిల్లులు) నిమిత్తం ఆ కార్యాలయానికి వెళ్లిన ఇతర శాఖల అధికారులు, కిందిస్థాయి సిబ్బంది సైతం ఈ ట్రెజరీ నియంతనే మొదట దర్శనం చేసుకోవాల్సి ఉంటుంది. అలా కాదని వ్యవహరిస్తే వారి వచ్చిన పని రోజులు కాదు నెలలు గడుస్తున్న అది రికార్డులకే పరిమితం కావాలే తప్ప ముందుకు ఫైల్ కదలని పరిస్థితి అక్కడ నెలకొంటోంది. ఆ కార్యాలయానికి వెళ్లిన మరో శాఖ ఉద్యోగులకు మాత్రం ఇక్కడ ప్రజాస్వామ్య పాలన సాగుతోందా లేదా హిట్లర్ పాలనలో ఈ శాఖ ఉందా అన్న సంశయాన్ని వ్యక్తం చేసే పరిస్థితి లేకపోలేదనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.



## జాతీయస్థాయి చర్చా వేదిక : ప్రసంగించిన సర్పంచ్ మోనాలిసా - సామూహిక వనరుల సంరక్షణపై దిశా నిర్దేశం

వజ్రకరూర్, మేజర్ న్యూస్ : జాతీయస్థాయి ప్యానెల్ చర్చలో జాతీయస్థాయి అధికారులతో సామూహిక వనరుల సంరక్షణ అనే అంశంపై ప్రసంగించడం తనకు దక్కిన గొప్ప అవకాశంగా వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ కేంద్రంగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్, పంచాయతీరాజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి చర్చావేదిక లో పాల్గొన్నట్లు సర్పంచ్ మోనాలిసా తెలిపారు. ఈ సందర్భంగా మోనాలిసా మాట్లాడుతూ చర్చా వేదికలో జాతీయ స్థాయి అధికారులతో పాటు ఏపీ నుంచి వజ్రకరూర్ సర్పంచుగా తనకు మాత్రమే అవకాశం దక్కిందని సంతృప్తి వ్యక్తం చేశారు. చర్చా వేదికలో సామూహిక వనరుల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలు, దురాక్రమనకు గురైన ప్రభుత్వ స్థలాల రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి అన్న అంశంపై మాట్లాడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నట్లు చెప్పారు.

## గ్యాస్ సిలిండర్ తూకంలో మోసం



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండల కేంద్రంలో తూనికల కొలతల శాఖ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్యాస్ డెలివరీ వాహనామందు లీగల్ మెట్రోలజీ చట్టం ప్రకారం గ్యాస్ సిలెండర్ తూకం వేసి వినియోగదారులకు తూకం వేసి ఇవ్వాల్సి ఉండగా కానీ గ్యాస్ డెలివరీ వాహనం ముందు తూకం వేయూ త్రాసు, దానిని ధ్రువపరచు ధ్రువపత్రం ఏమి లేకుండా డెలివరీ చేస్తున్నాడని గుంతకల్లు డివిజన్ లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ వై జి శంకర్ తెలిపారు. గ్యాస్ ఏజెన్సీ వారిపై లీగల్ మెట్రోలజీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గ్యాస్ ఏజెన్సీ రూ.10వేలు అపరదా రుసుము ఆన్లైన్ ద్వారా కట్టించడం జరిగిందన్నారు. మరొక్కసారి డెలివరీ వాహనం నందు లీగల్ మెట్రోలజీ చట్టం ప్రకారం తూకం వేయూ త్రాసు, ధ్రువపత్రం లేకున్నా కేసులు నమోదు చేసి సిలిండర్లను జప్తి చేయడం జరుగుతుందన్నారు. సిలిండర్ ధర కంటే అధిక మొత్తం వసూలు చేసిన కఠిన చర్యలు ఉంటాయన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

### విడపనకల్ ఎంపీడీవో రాధాకృష్ణ



విడపనకల్, మేజర్ న్యూస్ : మండల సర్వసభ్య సమావేశం నేటికి వాయిదా వేసినట్లు విడపనకల్ ఎంపీడీవో రాధాకృష్ణ మంగళవారం తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ 2026 జనవరి 20వ తేదీ మంగళవారం జరగాల్సిన సాధారణ సర్వసభ్య సమావేశం కోరం లేకపోవడంతో వాయిదా వేసినట్లు తెలిపారు. తదుపరి సమావేశాన్ని 2026 జనవరి 21వ తేదీ బుధవారం 11గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి ఎంపీటీసీలు, జడ్పిటిసి, సర్పంచులు, ప్రత్యేక ఆహ్వానితులు, శాశ్వత ఆహ్వానితులు హాజరుకావాలని తెలిపారు. అదేవిధంగా అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తమ అభివృద్ధి ప్రగతి నివేదికలను సమావేశానికి ముందే అధికారులకు సమర్పించాలని సూచించారు.

# శారద నగర్ రుద్ర వైన్స్ వద్ద వీరంగం!!

**ముగ్గురు యూపీ యువకులు అరెస్ట్!! రెండు బైకులు స్వాధీనం!!**

**14 రోజుల రిమాండ్.**

**వన్ టౌన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : సీఐ వెంకటేశ్వర్లు.**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని శారద నగర్ పరిధిలో గల రుద్ర వైన్స్ వద్ద అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ముగ్గురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని, నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్?కు తరలించినట్లు అనంతపురం ఒన్?టౌన్ సీఐ వెంకటేశ్వర్లు మీడియా సమావేశంలో వెల్లడించారు. కొన్ని రోజుల క్రితం శారద నగర్?లోని రుద్ర వైన్స్ పక్కనే ఉన్న లివింగ్ రూమ్ వద్ద మద్యం సేవిస్తున్న ఉత్తరప్రదేశ్?కు చెందిన ముగ్గురు యువకులు, అక్కడే ఉన్న పవన్ కుమార్ మరియు అతని భార్యపై అనుచితంగా ప్రవర్తిస్తూ తీవ్రంగా దురుసుగా వ్యవహరించారు. మద్యం మత్తులో వారు హంగామా సృష్టించడంతో స్థానికులు భయాందోళనకు




గురయ్యారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఒన్?టౌన్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని, సీఐ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. విచారణలో అసాంఘిక చర్యలకు పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి న్యాయ రిమాండ్?కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "అనంతపురం నగరంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ కఠిన చర్యలు తప్పవు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు" అని హెచ్చరికలు జారీ చేశారు. పోలీసుల తక్షణ చర్యలతో శారద నగర్ పరిధిలో, పరిస్థితులు అదుపులోకి వచ్చాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ప్రజలకు సూచనలు చేసిన ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి**



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తతో అవసరమని , ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు... మంగళవారం మేజర్ న్యూస్ తో ఆయన మాట్లాడుతూ ప్రజలు సాంకేతిక పరమైన అంశాలపై జాగ్రత్త ఉండాలని, గ్రామాలలో అపరిచితుల వ్యక్తుల పట్ల జర జాగ్రత్తతో ఉండాలని గురు ప్రసాద్ రెడ్డి పిలుపుని చ్చారు... అంతేకాకుండా ద్విచక్ర వాహనదారులు అతివేగంతో వెళ్లేటప్పుడు శిరస్రానం ధరించాలని ఆయన ప్రజలకు సూచించారు.

# తెగుళ్లను తట్టుకునే కొత్త రకం పప్పుశనగ సాగు చేయండి

**ఈ - పంట నమోదులో అలసత్వం తగదు**

**జిల్లా వ్యవసాయ అధికారి ఎం రవి**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పప్పు శనగలో తెగుళ్లను తట్టుకొని అధిక దిగుబడులు ఇచ్చే కొత్త రకం విత్తనం ఎన్ బీ ఈ జీ – 1267ను సాగు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎం రవి పేర్కొన్నారు. మండలంలోని నింబగల్లు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించగా జిల్లా వ్యవసాయ అధికారి ఎం రవి, ఏ డి ఏ ఎస్ సత్యనారాయణతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి, ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిన పంటలకు అధిక డిమాండ్ ఉందని, ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని రైతులకు సూచించారు. అధిక యూరియా తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. ప్రతి రైతు ఏపీ ఫార్మర్ రిజిస్ట్రీ 11 అంకెల విశిష్ట సంఖ్యను కలిగి ఉండాలని తెలిపారు. 11 అంకెల విశిష్ట సంఖ్య ఉంటేనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే వ్యవసాయ పథకాలు సాకారం అవుతాయని గుర్తు చేశారు. రైతులు ఏపీ ఏఐఎంఎస్ అనే ఫార్మర్ యాప్ ను ప్లే స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని, దీంతో చీడపీడల యాజమాన్యం, మార్కెటింగ్ సదుపాయాలు, ప్రభుత్వం నుంచి అందే పథకాలు, ఈ – పంట నమోదు స్వయంగా చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ – పంట నమోదులో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని వ్యవసాయ సిబ్బందికి సూచించారు. ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. వేరు కుళ్ళు తెగుళ్లను అధిగమించి, అధిక దిగుబడి సాధనకు, యంత్రం ద్వారా కోత చేయడానికి వీలుగా ఉండే కొత్త రకం విత్తనం ఎన్ బీ ఈ జీ – 1267 ను సాగు చేయాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో రామకృష్ణుడు, వీహెచచవతీతీచ కళ్యాణ్, ఎంపీఈఓ హేమ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్స్ వర్కర్ల పోస్టుల భర్తీలో అక్రమాలు !

*(మొదటి పేజీ తరువాయి)*

గుర్తించి... సంబంధిత ఎస్ఆర్ఆర్ ఏజెన్సీ ద్వారా ఖాళీ పోస్టులను కొన్ని నెలల క్రితమే భర్తీ చేశారు. ఇప్పటికే వర్కర్లు.. విధుల్లో కూడా చేరారు. బీసీ సంక్షేమ శాఖలో ఏళ్ల తరబడి టైము స్కేలు ఉద్యోగులు పనిచేసి..పదవీ విరమణ పొందిన.. వారు.. తమ పిల్లలకు వర్కర్ల పోస్టులు ఇవ్వాలని అర్జీలు పెట్టుకున్నా.. అనేక మంది నిరుపేద నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని... స్పందనలో అర్జీలు ఇచ్చిన అలాంటి వారికి.. పోస్టులు ఇవ్వకుండా. .. లక్షల రూపాయిలు డబ్బులు ఇచ్చిన వారికే గుట్టుచప్పుడుకాకుండా..ఏజెన్సీ, ప్రజాప్రతినిధుల సిఫార్సుల ముసుగులో భర్తీ చేశారని విమర్శలున్నాయి. ఒక్కొక్క వర్కర్ పోస్టుకు రూ.లక్ష నుండి రూ.3 లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారం. వర్కర్ల పోస్టుల భర్తీలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ..తమ కావాల్సిన వారికే పోస్టులు ఇప్పించి.. వారే లక్షలాది రూపాయిలు డబ్బులు వసూలు చేశారా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే బీసీ సంక్షేమ శాఖలో కొందరు వార్డెన్లు... వర్కర్ల పోస్టుల భర్తీలో కీలకంగా వ్యవహరించి.. డబ్బులు ఇచ్చిన వారికే.. పోస్టులు కట్టబెట్టడంలో కీలక పాత్ర పోషించి.. తమకేమి తెలియదన్నట్లు అధికార ప్రజాప్రతినిధులు పేర్లు వాడుతూ.. వారిపై నేపం మోపుతున్నట్లు సమాచారం. ఈ పోస్టుల భర్తీ ప్రక్రియ అంతా గత కొద్ది నెలల్లోనే సాగినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ పోస్టుల భర్తీ అంశంపై సంబంధిత జిల్లా అధికారి అడిగితే ...తమకు సంబంధం లేదు.. అంతా ఏజెన్సీ నిర్వాహకులే.. వారే పోస్టులు భర్తీ చేశారని చెబుతున్నారు. హాస్టల్స్ వర్కర్ల పోస్టుల భర్తీలో చోటు చేసుకున్న అక్రమాలను.. నిగ్గు తేల్చలాంటే... విజిలెన్స్ లాంటి దర్యాప్తు సంస్థలతో పూర్తి స్థాయి లోతైనా..విచారణ జరిపిస్తే.... పోస్టుల భర్తీలో అధికార ప్రజాప్రతినిధుల పాత్ర ఎంత ఉందో ? లేక బీసీ సంక్షేమ శాఖ అధికారులు, వార్డెన్ల పాత్ర ఎంత ఉందో తెలిసిపోతుంది. దీనిపై విచారణ జరుగుతుందా లేదా వేచి చూడాలి.

# ఆవులన్న గ్రామంలో పశు వైద్య ఆరోగ్య శిబిరం

**పాడి రంగంలో అభివృద్ధి సాధించాలంటే పశువులు ఆరోగ్యంగా ఉండాలి : సర్పంచ్ రామ్మోహన్ చౌదరి**

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : పాడి రంగంలో అభివృద్ధి సాధించాలంటే పశువులు ఆరోగ్యంగా ఉండాలి, అప్పుడే ఉత్పాదకత పెరిగి రైతు ఆర్థికంగా బలోపేతం అవుతాడని ఆవులన్న గ్రామ సర్పంచ్ రామ్మోహన్ చౌదరి పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేసే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా ఈ నెల 19వ తేదీ నుండి 31వ తేదీ వరకు గ్రామాల్లో ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తుంది. అందులో భాగంగా ఆవులన్న గ్రామంలో మంగళవారం ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆవులు, గేదలు,



గొర్రెలు, మేకలు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఇంజక్షన్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. ఈ వైద్య శిబిరాల్లో గర్భకోశ వ్యాధులకు చికిత్స, నట్టల నివారణ మందులు, వ్యాధి నిరోధక టీకాలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, శాస్త్రీయ పశు పోషణ పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏహెచచవతీతీచలు (పశు వైద్య సిబ్బంది) ఎర్రి స్వామి, సుధాకర్ నాయక్, విజయ్ కుమార్, మారుతి, రవికుమార్, అనిల్ కుమార్, వెంకటస్వామి, సుబ్బన్న, సుబ్బయ్య, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురంలో లా కాలేజీ విద్యార్థిని భవాని ఆత్మహత్య!!

**ప్రేమ గొడవలే కారణమా?**




అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. విజయనగర లా కాలేజీకి చెందిన విద్యార్థిని భవాని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. నగరంలోని హరిహర దేవాలయం సమీపంలో ఉన్న అమ్మ హాస్టల్‌లో భవాని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల సమాచారం మేరకు, మధ్యాహ్నం సుమారు రెండున్నర గంటల సమయంలో భవాని హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ప్రాథమిక విచారణలో, భవాని గత కొన్ని రోజులుగా చంద్రశేఖర్ అనే యువకుడితో ప్రేమలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇటీవల ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్న నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకుని ఉండవచ్చని పోలీసులు అనుమా నం వ్యక్తం చేస్తున్నారు. కూతురి మృతి వార్త తెలుసుకున్న భవాని తల్లిదండ్రులు సంఘటన స్థలానికి చేరుకుని బోరున విలపించ డం, వారి ఆవేదన అక్కడున్న వారిని కంటతడి పెట్టిం చిం ది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఎర్రగుడిలో మారెమ్మ, దేవమ్మ దేవతలకు ప్రత్యేక నెల పూజలు





బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలో ఎర్రగుడి గ్రామంలో గ్రామ దేవతలు మారెమ్మ, దేవమ్మ ఊరు జాతర నిర్వహించి నెల పూర్తియిన సందర్భంగా దేవతామూర్తులకు మంగళవారం మాస పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఉదయం నుండి పురోహితులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి, మారెమ్మ దేవమ్మ దేవతలకు కళ్యాణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లక్ష్మీనారాయణ, శ్రీనివాసరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మహేష్ కు గ్రామ ప్రజలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్రి స్వామి, ప్రభాకర, ఓబులప్ప, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న దళారులు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : రైతులు కష్టపడి పండించిన మొక్కజొన్న, వరి, కందులు దళారీలు 2నుండి 3కేజీలు సంచికి తీసుకుంటున్నారని సమాచారం ప్రకారం మంగళవారం తూనికల కొలతల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. బొమ్మనహాళ్ మండలం శ్రీధరగట్ట వద్ద మొక్కజొన్న లారీ ఆపి తూకాలు 60కేజీలు ఉన్నవి, కానీ తూకం వేయు త్రాసు లీగల్ మెట్రోలజీ శాఖ, ముద్రలు అనుమతి పత్రాలు లేనందున కేసు నమోదు చేసి రూ.5వేలు అపరాధ రుసుం వేయడం జరిగిందని తూనికల కొలతల శాఖ అధికారి వై జి శంకర్ తెలిపారు. అలాగే బొమ్మనహాల్ మండల కేంద్రంలో సిగరెట్ ప్యాక్ ధర రూ.100లు ఉండగా రూ.120లకు అమ్మడం జరిగిందని కేసు నమోదు చేసి రూ.5వేలు అపారద రుసుము ఆన్లైన్లో కట్టించడమైనది. అలాగే దళారీలు తప్పనిసరిగా పంచాయతీ, లేదా మున్సిపాలిటీ నందు తప్పనిసరిగా ట్రేడ్ రిజిస్ట్రేషన్ చేయించ్చవలెను అలాగే వారి వద్ద ఉన్న డిజిటల్ త్రాసులను తప్పనిసరిగా లీగల్ మెట్రోలజీ ముద్రలు వేయించుకోవాలి లేని యెడల కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఈనారీలకు శిక్షణ కార్యక్రమం.

కుందుర్పి(మేజర్ న్యూస్) మండల కేంద్రమైన కుందుర్తిలో ఈనాడీలకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించినట్లు వెలుగు ఏపీఎం సర్దానప్ప తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయం లో ఏర్పాటుచేసిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా అధికారులు సత్యనారాయణ గోవిందరాజులు శిక్షణ అందించారు. ఈసందర్భంగా



ఈనారీలకు సంస్థాగత నిర్మాణము,బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి,ఉన్నతి, ప్రభుత్వ పథకాలపై ఈనారీలకు శిక్షణా నిర్వహించారు. ఈనారీలు పదిసంఘాలకు ఒకరుచొప్పున ఉన్నారని,వారు సంఘ పుస్తకాలు, బ్యాంక్ లింకేజీ, ఏసిఎల్ పి వ్యవసాయ, వ్యవసాయేతర జీవనోపాదులు, సహజ సిద్దమైన పంటలు,జెండర్, ఎచ్ న్ ఆరోగ్యం సుస్థిరత అంశాలపై విధులు నిర్వహణ గూర్చి పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సిసిలు శివన్న,శ్రీనివాసులు, కామూర్తి, అకౌంటెంట్ ఈనారీలు పాల్గొన్నారు.

**పత్రికా ప్రకటన**

పుట్టపర్తి రెవెన్యూ డివిజన్, పుట్టపర్తి మండలం, కప్పలబండ గ్రామంలోని సర్వే నెం.315-1, విస్తీర్ణం 4.88 ఎకరములలో లొంగిపోయిన నక్సల్స్ పునరావాసం కోసం ధరణి వెల్ఫేర్ అసోసియేషన్, అనంతపురం వారికి భూమిని కేటాయించగా సదరు స్థలము అన్యాక్రాంతము అయినదని తెలిసినది. ధరణి వెల్ఫేర్ అసోసియేషన్, అనంతపురం వారికి అనుకూలముగా కోర్టు ఉత్తర్వులు కూడా సమర్పిం చారు. కావున సదరు విషయమై విచారణ జరుగుతున్నదని తెలియజేయడమైనది.

**రెవెన్యూ డివిజన్ అధికారి, పుట్టపర్తి.**



## ఆర్ట్స్ కళాశాలలో డ్రోన్ టెక్నాలజీ పై శిక్షణ తరగతులు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో డ్రోన్ టెక్నాలజీస్ పై పీఎం ఉషా (ప్రధానమంత్రి ఉచ్చితర్ శిక్ష అభియాన్) పథకం కింద 50 మంది విద్యార్థినులు డ్రోన్ టెక్నాలజీలో శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. కళాశాల, ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ కంపెనీ మధ్య జరిగిన అవగాహన ఒప్పందంలో భాగంగా కళాశాల కమిషనరేట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డ్రోన్ టెక్నాలజీ పై 50 మంది విద్యార్థినులకు థియరీ మరియు ప్రాక్టికల్స్ ట్రైనింగ్ ఇవ్వనున్నారు. కళాశాలలో డ్రోన్ తీసుకొని వచ్చి కళాశాల గ్రౌండ్లో డ్రోన్ పనిచేసే విధానాన్ని విద్యార్థులకు ప్రత్యక్షంగా, ప్రయోగాత్మకంగా వివరించనున్నారు. ఈ కార్యక్రమం 4 రోజుల పాటు జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మశ్రీ తెలిపారు.ఏరీస్ ఆగ్రో కంపెనీ నుండి కంపెనీ మేనేజర్ శ్రీ నరేష్, భార్గవ్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సహదేవుడు, కోఆర్డినేటర్ టీ. జితేంద్ర, ఇతర అధ్యాపకులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. నాలుగు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాన్ని 50 మంది విద్యార్థులకు పూర్తి ఉచితంగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

## బెలుగుప్పలో ఎస్విజిఎం అధ్యాపకులు డీగ్రీ అడ్మిషన్ డ్రైవ్




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అయిన సుబ్రహ్మణ్యం మరియు నాగ రత్న బాయిలను కలిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి, విద్యార్థినులను ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళ్యాణదుర్గంలో డిగ్రీకి చేరాలని అడ్మిషన్ క్యాంప్ డ్రైవ్ ను నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళ్యాణదుర్గం లో అనుభవజ్ఞులు అయిన సీనియర్ ఆధ్యాపకులచే ఉత్తమ బోధన, మరియు అత్యాధునిక సదుపాయాలచే కంప్యూటర్ ల్యాబ్, జెకెసి, ఎనచవతీతీచసచవతీతీచస్, స్పోర్ట్స్ వంటి సదుపాయాలు కలవు. కావున ఇంటర్ పూర్తి అయిన విద్యార్థులంతా మా కళాశాలలో చేరాలని విద్యార్థులకు కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా శ్యామ్, డా కె శ్రీధర్, కె రవిశంకర్, గోపి, జయరామప్ప విద్యార్థులు పాల్గొన్నారు.

## పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేసిన తహాశీల్దార్




బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానం సంయుక్తంగా శ్రీ వాణి ట్రస్ట్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో 5వేల దేవాలయాలు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసన సభ్యులు కాలువ శ్రీనివాసులు ఆశీస్సులతో బొమ్మనహాల్ మండల టీడీపీ సీనియర్ నాయకులు కొత్తపల్లి మల్లికార్జున, తిమ్మరాజు, మహేంద్ర, బలరామి రెడ్డి, వై కేశప్ప నాయకత్వంలో దర్గా హొన్నూరు గ్రామంలో ఉన్న పోతప్ప స్వామి నూతన దేవాలయం నిర్మాణం కోసం టీటీడీ నిధులతో అనుమతి కోసం మంగళవారం బొమ్మనహాల్ మండల తహసిల్దార్ సి, మునివేలు అర్జీ ఇచ్చిన కొద్ది రోజులకే పోతప్ప స్వామి ఆలయం స్థలము పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో దర్గా హొన్నూరు టీడీపీ నాయకులు కుమ్మరి వన్నూరప్ప, వివిఎల్ రామాంజినేయులు, ఆనంద, వి నాగప్ప వి నాగరాజు, జి ఎర్రిస్వామి, బడప్ప, వంద్రప్ప, విఆరచవతీతీచ రామన్న, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బిటిపి పనులు పూర్తి చేసి ప్రజల రుణం తీర్చుకుంటా...



» మొదటి పేజీ తరువాయి

చేస్తున్నానని,ఎన్నికల సమయంలో ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బిటిపి ద్వారా నీళ్లు అందించమని ప్రజలు కోరారు అన్నారు. రెండు నియోజకవర్గాల్లో ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని, వ్యవసాయమే దైవంగా రైతులు జీవిస్తున్నారన్నారు. బీటీపీ ప్రాజెక్టు 30 ఏళ్లు పూర్తిగా ఎండిపోయిందని, ఏదో ఒక సంవత్సరం నిండితే సగం నీళ్లు మాత్రమే పంటలకు సాగుకు ఇచ్చే వారమన్నారు. ఈ నియోజకవర్గాల్లో 15 20 ఎకరాలు భూములు ఉన్న రైతులు కూడా వలస వల్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలోనే అధికారులు చంద్రబాబు నాయుడుతోనే బిటిపి పనులు పూర్తి చేయగలరు ప్రకటించారన్నారు. బీటీపీ పనులను శరవేగంగా పూర్తి చేసి , రైతులలో ఆనందాన్ని చూడ్డానికి ఇరు ఎమ్మెల్యేలు శ్రమిస్తున్నామన్నారు. బీటీపి కాలువ పనులను పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రెండు నియోజకవర్గాలను పర్యాటనక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యేలు ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రాయదుర్గం ప్రాంతంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి బీటీపీ పనులను పూర్తి చేస్తున్నామని, మా ప్రభుత్వంలోనే పూర్తి చేస్తామని బహిరంగ సభలో తప్పుడు ప్రచారం చేశారని ఎమ్మెల్యేలు వైయస్ జగన్మోహన్ రెడ్డి పై మండిపడ్డారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంనికి 24 నూతన రోడ్లు మంజూరయ్యాయని సంతోషం వ్యక్తపరిచారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో సొంత లిక్కర్ తయారుచేసి , ప్రజలకు నాసిరకం మందు అందించి ప్రజల ప్రాణాలతో చెలగాటం మాడింది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కాదా? అంటూ ఎమ్మెల్యేలు మండిపడ్డారు. మా ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులకు బహిరంగ సభలో ఎమ్మెల్యే సురేంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రెండు నియోజకవర్గాల రైతులు ప్రజలు ఎమ్మెల్యేలను ఘన సన్మానం చేసి, అన్నాదమ్ముల అనుబంధంలో ఇద్దరు ఎమ్మెల్యే కలసి పనిచేయడం, ఇరు నియోజకవర్గాల ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తూ, అభివృద్ధికి బాటలు వేస్తున్న ఎమ్మెల్యేలకు ప్రజలు భారీ సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్లు. లక్ష్మీదేవి, హనుమంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గౌతమి, వై పి రమేష్, రాయదుర్గం పట్టణ అధ్యక్షులు బండి చిన్న, శర్మస్ వలి, మండల కన్వీనర్లు రైతులు ప్రజలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు. కాలువ పనులను పరిశీలించడానికి వచ్చిన ఎమ్మెల్యేలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ రవిబాబు బృందం గట్టి బంధ బస్సు ఏర్పాటు చేశారు.

## మాకొడికి హైస్కూల్‌కు మహర్దశ

**2 1/2 ఎకరాల భూమి కేటాయింపునకు ఎమ్మెల్యే సురేంద్ర బాబు హామీ**

**28న స్వయంగా వస్తున్నా.. స్థలాన్ని కేటాయిస్తున్నా - ఎమ్మెల్యే అమిలినేని**

**మాకొడికి పాఠశాలకు, క్రీడా ప్రాంగణానికి త్వరలో మోక్షం**

**ఇరుకు గదుల నుంచి విముక్తి**

**మాకొడికి విద్యార్థులకు కొత్త పాఠశాల భవనం దిశగా అడుగులు**



శెట్టూరు, మేజర్ న్యూస్ : మాకొడికి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎదుర్కొం టున్న సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభించనుంది. ప్రస్తుతం ఉన్న ఇరుకు తరగతి గదులతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అలాగే క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థుల కోసం సరైన క్రీడా మైదానం లేదని గ్రామస్తులు స్థానిక శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు దృష్టికి తీసుకెళ్లారు. దాదాపు 2.1/2ఎకరాల భూమిని పాఠశాలకు కేటాయిస్తే,నూతన భవనాలతో పాటు క్రీడా మైదానాన్ని కూడా ఏర్పాటు చేసుకోవచ్చని గ్రామస్తులు మరియు మండల విద్యాధికారి శ్రీధర్ తో పాటు ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే సురేంద్ర బాబు సానుకూలంగా స్పందించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన భూమిని కేటాయించేలా వెంటనే రెవెన్యూ అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, ఈ నెల 28న స్వయంగా గ్రామానికి వచ్చి, స్థలాన్ని పరిశీలించి, పాఠశాల కోసం భూమిని అప్పగిస్తానని ఆయన మాటిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే గారు తీసుకున్న నిర్ణయం పట్ల మాకొడికి మండల విద్యాధికారి శ్రీధర్ తో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## పోతుకుంట చర్చి ధ్వంసం అన్యాయం

**-- పాస్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్**



రాయదుర్గం, మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా ధర్మవరం రూరల్ పరిధిలోని పోతుకుంట గ్రామంలో ఉన్న బెర్షెబా చర్చిని ఆదివారం కొందరు గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడం అన్యాయమని, ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాయదుర్గం పాస్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జె. కిరణ్ కుమార్ అన్నారు. చర్చి ధ్వంసం పై ఆయన అసోసియేషన్ కార్యదర్శి ప్రేమ్ కుమార్, కోశాధి కారి పీటర్, సహాయ కార్యదర్శి ఎం. పౌలుతో కలిసి ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లో క్రైస్తవులపై వరుస దాడులు చేయడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తద్వారా చర్చిలకు, పాస్టర్లకు తగిన భద్రత, రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## కుంటుమారమ్మకు ప్రత్యేక పూజలు



రాయదుర్గం రూరల్ న్యూస్ మండల పరిధిలో మల్లాపురం గ్రామ సమీపంలో వెలసిన కుంటుమారమ్మా కు మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహానికి గంగాభిషేకం తైలాభిషేకం కుంకుమార్చన పుష్పాభిషేకం నిర్వహించారు అనంతరం రకరకాల పూలమాలతో అలంకరించి పూజలు నిర్వహించారు అనంతరం మహా మంగళ హారతులు నిర్వహించే భక్తాదులకు తీర్థప్రసాదాలు వినియోగించారు ఈ సందర్భంగా అమ్మవారి దర్శనానికి రాయదుర్గం పట్టణము నుండి మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తదులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వ్యక్తులు పేర్కొన్నారు. గుంతకల్లు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ సంస్కరణలపై ఏర్పాటు చేసినటువంటి అధికారుల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, వారి సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్య శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ విద్యపై ఏర్పాటు చేసినటువంటి సంస్కరణలను విద్యాశాఖ అధికారులు వారి కర్తవ్యాన్ని నిర్వర్తించాలని, అలాగే మన రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నారా లోకేష్ విద్య పట్ల చాలా మార్పులు తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ముందర యువగళం పాదయాత్రలో నారా లోకేష్ చెప్పిన విధంగానే ఇంటిలో ఎంత మంది ఉంటే అంత మంది పిల్లలకు తల్లికి వందనం రూ.13 వేలు, అలాగే మధ్యాహ్న భోజనం పథకంలో సన్న బియ్యం లాంటి అనేక మార్పులు తీసుకువచ్చారని తెలియజేశారు. అలాగే విద్యాశాఖ అధికారులు తమ కర్తవ్యాన్ని కూడా నిర్వర్తించాలని సూచించారు. గుంతకల్లు ఎంఈఓ మస్తాన్ రావు మాట్లాడుతూ.. విద్య పట్ల తీసుకువచ్చిన మార్పులు అనుగుణంగానే మేము కూడా మాకర్థవ్యాలను నిర్వర్తిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పత్తి హిమబిందు, విద్యాశాఖ అధికారులు, గుంతకల్లు పట్టణ, మండల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.లక్షలు స్వాహా.. సామాజిక వేదిక వెల్లడి

**తూతూ మంత్రంగా ఉపాధి సామాజిక తనిఖీ**

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని 14 గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పథకం ద్వారా ఖర్చు చేసిన రూ.14. కోట్ల పైగా ఖర్చు చేసిన వివరాలను డిఆర్పీలు వివరించారు. స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రజా వేదిక సామాజిక తనిఖీలో సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని గ్రామాల్లో పనులు చేయని వారికి బిల్లులు చేసినట్లు గుర్తించారు. బినామీల పేర్లతో లక్షలాది రూపాయలు ఫీల్డ్ అసిస్టెంట్లు స్వాహా చేసినట్లు ప్రజావేదికలో వెల్లడించారు. ప్రెసిడింగ్ అధికారి ఏపిడి వెంకట చలపతి స్పందిస్తూ మొత్తం రూ. 14.68 కోట్లు గాను రికవరీ రూ. 88,558 క్షేత్ర సహాయకుల నుంచి వసూలు చేయాలని తెలిపారు.



సామాజిక తనిఖీ తూతూ మంత్రంగా జరిగిందని ఉపాధి హామీ కూలీల నుండి ఆరోపణలు లేకపోలేదు. ప్రజా వేదికకు ఏ ఒక్క కూలి కానీ హాజరు కాలేదు. ఉపాధి సిబ్బంది, అధికారులతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఈ కార్యక్రమంలో ఏపీడీ వెంకట చలపతి, శివారెడ్డి, విజిలెన్స్ అధికారి నాగేశ్వర రావు, ఎంపీడీవో పార్థసారథి, ఎంపీపీ రాము, ఏపీవోలు శ్రీధర్ రెడ్డి, చంద్రశేఖర్, రమేష్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## భోజనం తిన్న ప్లేట్లు శుభ్రం చేసుకోవటానికి సరిపడే కుళాయిలు లేక విద్యార్థుల పాట్లు

**పాఠశాలపై ప్రజలకు నమ్మకం పోతోంది**

పరిగి మజర్ న్యూస్ : మండల పరిధిలోని ధనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సరిపడే తాగునీరు ఉన్నా మంగళవారం సరైన కుళాయిలు లేక అవస్థలు పడుతున్నారు టీచర్లు విద్యార్థులను నిర్లక్ష్యం చేసి భోజనం తిన్న తరువాత ప్లేటు శుభ్రం చేసుకోవటానికి వంటగది దగ్గరికి పంపించడం, అక్కడే పగిలిన వాటర్ పైప్ లైన్ కనెక్షన్ అపరిశుభ్రమైన నీళ్లతో ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదని దీనిపై విద్యార్థుల తల్లితండ్రులు నరసప్ప మూర్తి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భద్రతకు ప్రభుత్వ పాఠశాలల టీచర్లు బాధ్యత వహించాలని, ఇలా అలసత్వం వహిస్తే ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతారని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు, ముఖ్యంగా క్రీడలు ఆడుకొనే చోటే పైపు లైన్ పగిలి నీరు చేరుకోవటం తో ఇబ్బందులు ఎదురుకోవాలిసి వస్తుంది. ఉన్నత అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## అత్యంత భక్తి శ్రద్ధలతో వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : జగన్మాత ఆదిపరాశక్తి రూపిని ఆర్యవైశ్య కుల దేవత కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని స్థానిక ఆర్య వైశ్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారిని సుగంధ భరిత పుష్పాలు, దివ్యాలంకరణలతో అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రాత కాల పూజలు, గణపతి పూజలు, పుణ్యావాచనం, పంచామృత, సుగంధ అభిషేకాలు హోమం, పూర్ణాహుతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆత్మార్పణ దినోత్సవం సంద ర్భంగా స్థానిక ఆర్యవైశ్యులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ కులదేవతను దర్శించుకొని అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ నిర్వహించారు. దైవ అనుగ్రహం తో ఆర్యవైశ్య దంపతులైన కుసుమ శ్రేష్ఠి, కుసుమాంబ లకు జగన్మాత రూపిని అయిన వాసవి కన్యకా పరమేశ్వరి జన్మించారని, పువ్వు పుట్టగానే పరిమళించినట్లు చిన్ననాటి నుండి సమాజ హితం, దైవభక్తి, దైవిక శక్తులు ప్రదర్శించారని, నాటి దుష్టపాలకుడు అధర్మ ప్రవర్తనకు తలవంచక, ధర్మ పరిరక్షణ, దుర్మార్గాన్ని శిక్షించడానికి తోటి కులస్తులతో కలసి ఆత్మార్పణ గావించారని, తద్వారా తోటి కులస్తులకు కైవల్యం, కీర్తి ప్రతిష్ఠలు, సమాజ హితం కోరేలక్షణాలను అందించారని, నాటినుండి ఆర్యవైశ్యులకు కులదేవతగా పూజలు అందుకుంటున్నారని ప్రధాన అర్చకులు బాల రంగాచార్యులు తెలిపారు.

## విద్యుత్ మోటార్ ఆన్ చేయకుండానే బోరు బావి నుండి ఉబికి వస్తున్న నీరు..

**-- రైతు జయరామప్ప కళ్ళల్లో ఆశ్చర్యం ఆనందం**





మడకశిర రూరల్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర మండలం హరే సముద్రం పంచాయతీ లోని రైతు వై,జయరామప్ప,కు చెందిన తన వ్యవసాయ పొలంలోని వక్క తోటలో గల బోరుబావి నుంచి విద్యుత్ మోటార్ ఆన్ చేయకుండానే నీరు ఉబికి వస్తుంది.ఈ విషయంపై రైతు జయరామప్ప,మాట్లాడుతూ..గత కొద్ది రోజుల నుండి మోటార్ ఆన్ చేయకుండానే తన పంట పొలంలో ఉన్న బోరుబావి నుంచి నీరు ఉబికి వస్తోందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఉబికి వస్తున్న నీరును చూసి ఆశ్చర్యానికి గురవుతున్నారు.

## పశు ఆరోగ్య శిబిరం



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని చామ లగొంది గ్రామం నందు మంగళవారం పశుఆరోగ్య కేంద్రాన్ని పశు వైద్యాధికారి చెన్నకేశవులు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య శిబిరంలో భాగంగా 850 గొర్రెలకు నట్టలనివారణ తాగించి 102 ఆవులకు వ్యాక్సినేషన్, ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పశు వైద్య సిబ్బంది జగదీష్, లక్ష్మిరెడ్డి, గౌతమీ, రైతులు పాల్గొన్నారు.

## ఎన్పీకుంట పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** స్థానిక పోలీస్ స్టేషన్ ను మంగళవారం శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ను పరిసర ప్రాంతాన్ని పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎస్సై కృష్ణమూర్తికి పలు సూచనలు చేశారు. క్రిమినల్ కేసులు రౌడీ షీటర్లు ఆరాతీశారు. శాంతి భద్రతల విష యంలో రాజీ పడరాదని ఎంతటి వారైనా ఉపేక్షించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కదిరి డిఎస్పి శివ నారాయణ స్వామి, రూరల్ సిఐ నాగేంద్ర , ఏఎసఐవతీతీచ కిషోర్ రెడ్డి, కానిస్టేబుల్ రామయ్య, సిబ్బంది అమల తదితరులు పాల్గొన్నారు.

## తలుపుల పోలీస్ స్టేషన్ ను అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీసతీష్ కుమార్



తలుపుల, మేజర్ న్యూస్: తలుపుల మండల పోలీస్ స్టేషన్ ను మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధుల పట్ల అంకిత భావంతో పనిచేయా లని సిబ్బందికి సూచించారు. ఎసఐవతీతీచ చెన్నయ్యకు పలు సలహా సూచనలు ఇచ్చారు. స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో సత్ప్రవర్తనగా మెలగాలని సూచించారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా పోలీసులు చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. ఎస్పీ వెంట డిఎస్పి శివనారాయణ స్వామి, రూరల్ సిఐ నాగేంద్ర స్థానిక పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ గా లాయర్ పివి రామచంద్రప్ప నియామకం...



హిందూపురం టౌన్ మేజర్ న్యూస్: హిందూపురం కోర్టులలో గత 30 సంవత్సరాలుగా న్యాయవాది గా ప్రాక్టీస్ చేయు పి.వి. రామచంద్రప్ప ను అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా పి.వి. రామచంద్రప్ప మడకశిర మండలం భీమరాయన పల్లి అను ఒక గ్రామంలో పేద కుటుంబంలో జన్మించి ఇంటర్మీడియట్ వరకు మడకశిర నందు, డిగ్రీ ని అనంతపురం ఆర్ట్స్ కాలేజీ నందు, ఎంఏ పొలిటికల్ సైన్స్ ను తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ నందు, న్యాయవిద్యను అనంతపురం ఎస్కే యూనివర్సిటీ నందు చదువుకున్నాడు. 1995వ సంవత్సరమున ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ నందుఎన్రోల్మెంట్ చేయించుకున్నాడు. ఆ తర్వాత హిందూపురం కోర్టులలో సివిల్ మరియు క్రిమినల్ కేసు లు వాదిస్తూ అనుభవం గడించినారు. ప్రస్తుతం హిందూపురం నియోజకవర్గం టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.టీడీపీ ఆయన ను గుర్తించి పివి రామచంద్రప్పను అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమించింది. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే బాలకృష్ణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే పిఏలు సురేంద్ర శ్రీనివాసరావు, వీరయ్య , బాలాజీ , జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు శివశంకర్ ,తెలుగుదేశం నాయకులకు,తోటి న్యాయవాదులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. నూతనంగా అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా రామచంద్రప్ప నియామకంపై పుర ప్రముఖులు, పలువురు లాయర్లు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## నేషనల్ హైవేపై కంకర... పట్టించుకోని అధికారులు..

**ఇబ్బందులు ఎదుర్కుంటున్న వాహనదారులు...**



లేపాక్షి మేజర్ న్యూస్ : కొడికొండ నుంచి సిరా కు వెళ్లే నేషనల్ హైవే 544ఈ పై కంకర తేలుతూ ద్విచక్ర వాహనదారులు, ఫోర్ వీలర్ లు తీవ్ర ఇబ్బందిలో ఎదుర్కొంటున్నారు , లేపాక్షి మండలం చోళ సముద్రం గ్రామం దాటిన తర్వాత సిరా కు వెళ్లే జాతీయ రహదారిపై గత కొద్దిరోజులుగా కంకర తేలుతూ ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు , ఆ ప్రాంతంలో మలుపు ఉండడంతో ఒక్కసారిగా ఉన్న స్పీడ్ ను కంట్రోల్ ప్రమాదాలు కూడా జరిగాయి నేషనల్ హైవే అధికారులు స్పందించి జాతీయ రహదారిపై గుంతలు లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది, నిత్యం ఈ జాతి రహదారిపై వందలాది వాహనాలు వెళుతూ ఉంటాయి , గతంలో కూడా ఆ ప్రాంతంలో కారు కూడా ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే, అధికారులు స్పందించి వెంటనే ఆ మలుపు వద్ద రోడ్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని చోళసముద్రం గ్రామస్తులు, ద్విచక్రవాహనదారులు కోరుతున్నారు.

## కుటుంబ సర్వేను పరిశీలించిన డిప్యూటీ ఎంపీడీవో



నల్లమాడ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న కుటుంబ సర్వేను మండలంలోని గ్రామ సచివాలయంలో సచివాలయ సిబ్బంది చేపడుతున్న సర్వే కార్యక్రమాన్ని మంగ ళవారం మండల డిప్యూటీ ఎంపీడీవో హజావలి పరిశీలించారు. మండలం లోని చారుపల్లి, రెడ్డివారి పల్లి తదితర గ్రామాలలో పర్యటించి ప్రజల నుంచి సచివాలయ సిబ్బంది కుటుంబ సర్వే యొక్క పనితీరును అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రూ. 2.6 కోట్లతో తారు రోడ్డు పనులు ప్రారంభం

**-ఎమ్మెల్యే పరిటాల సునీతకు కృతజ్ఞతలు తెలిపిన బుక్కచెర్ల , కాటిగాని కాలువ, కక్కలపల్లి గ్రామస్తులు**
**-తెదేపా పార్టీ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి అన్న మండల నాయకులు**



**రాప్తాడు మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఎమ్మె ల్యే పరిటాల సునీత చొరవతో గ్రామాలకు మహర్దశ వస్తుందని మండల తెదేపా నాయకులు కన్వీనర్ పంపు కొండప్ప , ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు అన్నారు. మండల పరిధిలోని బుక్కచెర్ల గ్రామం నుండి కాటి గాని కాలువ, కక్కలపల్లి గ్రామాల మీదుగా జాతీయ రహదారి వరకు 2.6 కోట్లతో తారు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తొందరలోనే రోడ్డు నిర్మాణం పూర్తి అయి అందుబాటులోకి వస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఎమ్మెల్యే పరిటాల సునీతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు బుక్కచెర్ల , కాటిగాని కాలువ, కక్కలపల్లి గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గుంతలు గతుకుల రోడ్డుతో పది కిలోమీటర్ల వరకు నరకప్రాయంగా ప్రయాణించాల్సిన దారిలో ఎన్నో ప్రమాదాల్లో జరుగుతూ ఉన్నాయని నేడు తెదేపా కూటమి పాలనతో గ్రామీణ రోడ్లకు మహర్దశ వచ్చి అభివృద్ధి జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు కాంట్రాక్టర్ బాల నాగిరెడ్డి ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సి.సి. రేవులో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం

**- పంట నమోదు తప్పనిసరి**



తాడిమర్రి మేజర్ న్యూస్ : -మండల పరిధిలోని సి.సి. రేవు గ్రామంలో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ పాల్గొని రైతులకు సాగుపై కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా శేఖర్ నాయక్ మాట్లాడుతూ.. రబీ సీజన్?లో రైతులు సాగు చేసిన ప్రతి పంటను పారదర్శకంగా ఈ-పంట ద్వారా నమోదు చేయించుకోవాలని స్పష్టం చేశారు. "రైతులు సాగు చేసిన పంట వివరాలను సకాలంలో నమోదు చేయించుకోకపోతే, ప్రభుత్వం నుంచి అందే ఎటువంటి రాయితీలకు వారు అర్హులు కారు" అని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో పంట నష్టపరిహారం లేదా ఇన్సూరెన్స్ వంటి ప్రయోజనాలు పొందాలంటే ఈ నమోదు ప్రక్రియ అత్యంత కీలకమని వివరించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించే క్రమంలో ప్రభుత్వం ఏపీ మార్క్?ఫెడ్ ద్వారా కందుల కొనుగోలు ప్రక్రియను ప్రారంభిస్తోందని ఆయన తెలిపారు. మద్దతు ధర: క్వింటాల్?కు రూ. 8,000గా నిర్ణయించారు. రిజిస్ట్రేషన్: కంది పంట సాగు చేసిన రైతులు వెంటనే తమ సమీపంలోని రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్లి తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అనంతరం వివిధ పంటల్లో పాటించాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణ గురించి రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రీయ పద్ధతులు పాటించడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శివ నాయక్, రైతులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తాం - డిఎస్పి




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఫ్యామిలీ పోలీస్ కౌన్సిలింగ్ సెంటర్ ద్వారా సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని డిఎస్పి హేమంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు నూతన కమిటీని డిఎస్పి కార్యాలయంలో ప్రకటించారు. ఈ కమిటీలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు హరి శ్రీనివాస్, రిటైర్డ్ హెడ్మాస్టర్, విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు చలపతి, ఐసిడిఎస్ అంగన్వాడీ సూపర్వైజర్ గంగా భవాని, ప్రముఖ న్యాయవాదులు భాగ్యలక్ష్మి, సీనియర్ విశాలాంధ్ర రిపోర్టర్ రాఘవలను ఈ కమిటీలో ఉంటారని తెలిపారు. అనంతరం వారితో సమావేశాన్ని నిర్వహించి ఫ్యామిలీ కౌన్సిలింగ్ ద్వారా నిర్వహించాల్సిన పలు అంశాలపై వారు కమిటీకి వివరించారు. ఫ్యామిలీ కౌన్సిలింగ్ ద్వారా రాష్ట్రంలో ఎన్నో కేసులు పరిష్కారం అవుతున్నాయని, ఈ దిశలో మన ధర్మవరం డివిజన్లోని 10 పోలీస్ స్టేషన్లో కూడా మంచి మార్గదర్శనముతో ఉండాలని తెలిపారు. ధర్మవరం డివిజన్లో వన్ టౌన్ పోలీస్ స్టేషన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్, బత్తలపల్లి పోలీస్ స్టేషన్, తాడిమర్రి పోలీస్ స్టేషన్, ముదిగుబ్బ పోలీస్ స్టేషన్, రామగిరి పోలీస్ స్టేషన్, కనగానపల్లి పోలీస్ స్టేషన్, చెన్నై కొత్తపల్లి పోలీస్ స్టేషన్, పట్నం పోలీస్ స్టేషన్ ఈ కౌన్సిలింగ్ కమిటీకి వస్తాయని తెలిపారు. ఈనెల 24వ తేదీ నుండి ధర్మవరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ సెంటర్ ప్రారంభమవుతుందని తెలిపారు.

# ఎంఐ ఛాంప్స్ పోటీ పరీక్ష చరిత్రలో రికార్డు సృష్టించిన రిషి విద్యాలయ పాఠశాల

**- డీన్ భాస్కర్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఎంఐ చాంప్స్ పోటీ పరీక్ష చరిత్రలో ధర్మవరం రిషి విద్యాలయ పాఠశాల రికార్డు సృష్టించిందని డీన్ భాస్కర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రిషి విద్యాలయ ఎంఐ ఛాంప్స్ ఇండియా నిర్వహించిన ఇంగ్లీష్, గణితం, సైన్స్ పోటీ పరీక్షల్లో రిషి విద్యాలయ విద్యార్థులు అసాధారణ ప్రతిభను ప్రదర్శించి ఘనవిజయం సాధించారని తెలిపారు. ఈ పరీక్షల్లో మా పాఠశాల నుంచి మొత్తం 224 మంది విద్యార్థులు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో విద్యార్థులు లెవల్--2కు అర్హత సాధించడం గర్వకారణం అని తెలిపారు. ఇంగ్లీష్ విభాగంలో ఇంగ్లీష్ పరీక్షకు 71 మంది విద్యార్థులు హాజరుకాగా, 65 మంది విద్యార్థులు లెవల్--2కు ఎంపికయ్యారు అని అన్నారు.వారిలో 12 మంది విద్యార్థులు టాప్ 10 ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. గణితం విభాగంలో గణిత పరీక్షకు 93 మంది విద్యార్థులు పాల్గొనగా, 72 మంది విద్యార్థులు లెవల్--2కు అర్హత సాధించారు అని తెలిపారు. అందులో 30 మంది విద్యార్థులు టాప్ 10 ర్యాంకులు సాధించడం విశేషం అని తెలిపారు. సైన్స్ విభాగంలో సైన్స్ పరీక్షకు 93 మంది విద్యార్థులు హాజరుకాగా, 87 మంది విద్యార్థులు లెవల్--2కు ఎంపికయ్యారు అని తెలిపారు. వారిలో 65 మంది విద్యార్థులు టాప్ 10 ర్యాంకులు సాధించి రికార్డు సృష్టించడం జరిగిందన్నారు. ఎంఐ ఛాంప్సచవతీచండియా చరిత్రలో, రెండు రాష్ట్రాల్లో ఒకే ఒక్క పాఠశాలగా ఈ స్థాయిలో అత్యధిక అర్హతలు మరియు టాప్ ర్యాంకులు సాధించిన ఘనత రిషి విద్యాలయానికి దక్కిందని తెలిపారు. ఈ సందర్భంగా డీన్ భాస్కర్ రెడ్డి, సీఏఓ రవీంద్ర, ప్రిన్సిపల్ కరణ్ స్వరూప సింగ్, వైస్ ప్రిన్సిపల్ కల్యాణి, ఏఓ రంగారెడ్డి విద్యార్థుల ప్రతిభను హృదయపూర్వకంగా అభినందించారు. విద్యార్థుల కష్టపడి చేసిన సాధన, ఉపాధ్యాయుల అంకితభావం మరియు తల్లిదండ్రుల సహకారమే ఈ విజయానికి ప్రధాన కారణమని వారు తెలిపారు. పాఠశాల యాజమాన్యం భవిష్యత్తులో కూడా ఇలాంటి గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షించిందని తెలిపారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీడీవో, ఏపీవో



**రామగిరి మేజర్ న్యూస్:** వార్తాపత్రికలు సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తాయి అని రామగిరి మండల ఎంపీడీవో గంగావతి పేర్కొన్నారు. మంగళవారం రామగిరి మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గంగావతి, ఏపీవో శంకర్ తమ సిబ్బందితో కలిసి సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు వార్త పత్రికలు ఉద్యోగ సమాచారం, వినోదం, విజ్ఞానం అందించి వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడతాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఏవో ప్రసాద్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ జయరాం రెడ్డి, బి ఎఫ్ టి రామంజి, పోలేపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలి

**-ఆర్డీఓ మహేష్**



**తాడిమర్రి, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన తాడిమర్రి తాసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ఆర్డీఓ మహేష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి, అనంతరం తాసిల్దార్ భాస్కర్ రెడ్డి మరియు రెవెన్యూ సిబ్బందితో కలిసి అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఆర్డీఓ మహేష్ సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు: సేవల్లో జాప్యం వద్దు రైతులు, మండల ప్రజలు తమ సమస్యల నిమిత్తం కార్యాలయానికి వచ్చినప్పుడు వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, పనులలో జాప్యం లేకుండా విధులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ భాస్కర్ రెడ్డితో పాటు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా వాసవి మాత జయంతి

**- నివాళులర్పించిన తహసిల్దార్ సురేష్ బాబు, వీఆర్వో రవిశేఖర్ రెడ్డి**



ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో వాసవి మాత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ సురేష్ బాబు, వీఆర్వో రవి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వాసవి మాత చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది పట్టణవాసులు పాల్గొన్నారు. తాసిల్దార్ మాట్లాడుతూ వాసవి మాత జయంతోత్సవాలు నిర్వహించుకోవడం ఆమె త్యాగనిరతికి నిదర్శనం అన్నారు.

## సచివాలయ హెల్త్ కార్యదర్శి

# అకాల మరణం అత్యంత విషాదకరం

**ఏపీ విలేజ్ అండ్ వార్డు సెక్రటేరియట్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** వైయస్సార్ జిల్లా కడపలోని గౌస్ నగర్ సచివాలయంలో విధులు కొనసాగిస్తున్న హెల్త్ సెక్రటరీ విజయకుమారి (42) అకాల మరణం అత్యంత విషాదకరమని ఏపీ విలేజ్ అండ్ వార్డ్ సెక్రటేరియట్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పులిబండ్ల నర్సింహారావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసంతకాలములో ఎండుటాకులు రాలినట్లు యువ ఉద్యోగులైన స్వర్ణ ఉద్యోగులు మృత్యువాత పడుతుండడం విషాదకరమని తెలిపారు. స్వర్ణ గ్రామ, వాడు ఉద్యోగులపై అతిగా పెరిగిన పరివారం, ఒత్తిడి, టార్గెట్ ట్రెజర్ వల్లే ఇటువంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పని భారం తగ్గించేరా తక్షణమే చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అలాగే స్వర్ణ ఉద్యోగుల మరణాలపై సిటింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని తమ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. సర్వీస్ రూల్స్ అండ్ ప్రమోషన్ల విధానాలకు ఏర్పాటుచేసిన మంత్రుల ఉప కమిటీ ఈ అంశాలతో పాటు మరణాలపై కూడా దృష్టి సారించి తక్షణ చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. మరణించిన ఉద్యోగుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామ, వాడు ఉద్యోగులు పాల్గొన్నారు.




## నరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి రూ.50 లక్షలు మంజూరు...

### ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు...

రామగిరి మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎన్నో పథకాలను అమలు చేస్తూ వస్తోంది. మరి ముఖ్యంగా గ్రామాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తోంది. రామగిరి మండలంలోని పోలేపల్లి గ్రామపంచాయతీ మరియు పాపిరెడ్డి పల్లి గ్రామ సమీపాన వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఎంతో ప్రఖ్యాతిగాంచింది. ఈ ఆలయం కు వెళ్లడానికి సరైన దారి లేక భక్తులు ఎంతో ఇబ్బంది పడేవారు. ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి ఎస్ ఆర్ ఈ జి ఎస్ నిధులు కింద 50 లక్షలు సిమెంటు రోడ్డు నిర్మాణానికి మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మరియు ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ సహకారంతో సీసీ రోడ్డుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ మహత్తర కార్యక్రమం ధర్మవరపు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ధర్మవరపు రమేష్ మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి నిధులను వెంటనే మంజూరు చేయించినందుకు, ఆలయ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల ఆకస్మిక తనిఖీ



హిందూపురం మేజర్ న్యూస్: మున్సిపల్ పరిధి లోని ఓల్డ్ హస్నాబాద్,న్యూ హస్నాబాద్ అంగన్వాడి కేంద్రాలను స్థానిక హిందూపురం ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఓ వరలక్ష్మి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓల్డ్ హస్నాబాద్, న్యూ హస్నాబాద్ అంగన వాడి కేంద్రాలను తనిఖీ నిర్వహించారు, అంగన్వాడి కేంద్రాల రికార్డులను, పిల్లలహాజరు శాతాన్ని పరిశీలించారు , గర్భవతులను బాలింతలను మీకు అంగన్వాడీ కేంద్రం లో అందజేసే పౌష్టికాహారం సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారాన్ని సక్రమంగా అందజేయాలని సూచించారు.అదేవిధంగా అంగ న్వాడి కేంద్ర విద్యార్థులకు చక్కని ఆటపాటలతో కూడిన ఆంగ్ల విద్యను నేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అనిత, అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మి నరసమ్మ, సునీత, రాజేశ్వరి, మస్తాన్ బి, అంగ న్వాడి సహాయకురాళ్లు, బాలింతలు, గర్భవతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్ పించన్ మంజూరుపై హర్షం వ్యక్తం చేసిన బాధిత కుటుంబం



కదిరి, మేజర్ న్యూస్: 2019 ఆగష్టులో షమీవుల్లా కదిరి డిపో ఎడిసిగా పదవి విరమణ పొందారు. రిటైర్మెంట్ కు ముందుగానే ఇ.పి. ఎఫ్.1995 ఫించన్కు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. అతని ఫించన్ పేపర్లను పి.ఎఫ్ వారు మిస్ చేశారు. నకిలీ చేయడం కుదరదని పేర్కొన్నారు. ఇంతలోనే హయ్యర్ ఫించన్ కై అప్పు చేసి, రూ.6.00 లక్షలు జమచేశాడు. పదవీ విరమణ పొందిన ఆరు సంవత్సరాలు గడిచిన ఫించన్ రాలేదనే దిగులుతో అనారోగ్యం గురై 2025 మార్చి 4న షమీవుల్లా మృతి చెందాడు. తదుపరి అతని భార్య కుటాగుళ్ళ నౌహీరా తన భర్త ఫించన్ కై ఫ్రెండ్స్ ఇంటర్ నెట్,కదిరి ద్వారా పోరాటం కొనసాగించింది. పత్రిక లలోను తన బాధ ను వివరించింది. చివరకు సెంట్రల్ విజిలెన్స్ అధికారులు, ఇ.పి.ఎఫ్.వో, న్యూఢిల్లీ వారికి వరుసగా ఫిర్యాదు చేయగా ఈనెల 13న షమీవుల్లా కు రూ.11163.00 లు చనిపోయేవరకు అతని భార్య నౌహీరాకు నెలకు రూ.5582.00 లు మార్చి 5వ తేదీ నుంచి ఇవ్వనున్నట్లు ఉత్తర్వులు ఇచ్చారు. 7 సంవత్సరాలుగా పోరాటం చేసిన షమీవుల్లా కుటుంబానికి చివరకు న్యాయం జరిగింది. ఈ ఫించన్ ఉత్తర్వులను రిటైర్డు అసిస్టెంట్ మేనేజర్ హరి మోహన్ ద్వారా నౌహీరా తీసుకున్నది. తనకు ఫించన్ ఇప్పించుటలో సహాయం చేసిన ప్రతి ఒక్కరికి నౌహీరా కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీనివాస డెయిరీ రీజనల్ మేనేజర్ మృతి



బత్తలపల్లి మేజర్ న్యూస్ : శ్రీనివాస డెయిరీ లో రీజనల్ మేనేజర్?గా విధులు నిర్వహి స్తున్న బత్తలపల్లి కి చెందిన ముప్పారపు శ్రీనివా సులు (40) మంగళవారం తెల్లవారుజామున 6:30 గంటలకు గుండెపోటుతో తన నివాసంలో మరణిం చారు. ఉదయం బాత్రూం కి వెళ్లిన శ్రీనివాసులు ఎంత సేపుకి రాకపోవడంతో భార్య వెళ్లి చూడగా అక్కడ స్పృహ కోల్పోయి ఉండటం చూసి స్థానికులకు పిలిచింది స్థానికుల సహాయంతో ఆర్డిటి ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే గుండెపోటుతో మృతి చెందినట్లు ఆర్డిటి వైద్యులు తెలిపారు. ఆయనకు భార్య హేమలత మరియు ఐదేళ్ల కుమార్తె జయసుధ ఉన్నారు. శ్రీనివాసులు అకాల మరణం పట్ల డైరీ యాజమాన్యం, సిబ్బంది, తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

## హిరేతుర్పి శ్రీ ఆంజనేయస్వామి జాతర మహోత్సవం



గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండలం లోని హిరేతుర్పి గ్రామం లో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి జాతర మహోత్సవం దేవాలయ ట్రస్ట్ వారు ఆహ్వాన పత్రికను విడుదల చేయగా ఈ నెల 23 /1/2026 నుంచి 27 /1/2026 వరకు జాతర నిర్వహిస్తున్నట్లు 23 సీతారాముల కళ్యాణం ఉత్సవం 24 దీపాలు 25 రథ బ్రహ్మోత్సవం 26 ఊట్లు మాను ఉత్సవం 27 మహా మంగళహారతి ఈ మహోత్సవానికి హిరేతుర్పి హెచ్ గొల్ల హట్టి దాసరపల్లి చిగతుర్పి నాగేపల్లి సింగేపల్లి కరికెర చుట్టుపక్కన ఉన్న అన్ని గ్రామాలు ఈ జాతర మహోత్సవాన్ని స్వామివారికి పాత్రులు అయ్యి కృషి చేయాలని హిరేతుర్పి శ్రీ ఆంజనేయ స్వామి క్షేత్ర అభివృద్ధి ట్రస్ట్ వారి మరియు గ్రామ పెద్దలు విజ్ఞప్తి మేరకు అందరూ ఈ జాతర మహోత్సవాన్ని రాజకీయ ప్రముఖులు,భక్తాదులు,ప్రజలు,అందరూ పాల్గొనాలని స్వామి వారి జాతరను విజయవంతం చేయాలని తెలిపారు.

## వేట కొడవలితో దాడి..



లేపాక్షి మేజర్ న్యూస్: లేపాక్షి పోలీస్ స్టేషన్ పరిధి లో గల పి.సడ్లపల్లి గ్రామంలో వేట కొడవలితో దాడి జరిగిన సంఘటన చోటు చేసుకుంది.పోలీసులు తెలి పిన వివరాల మేరకు సోమవారం రాత్రి రాహుల్, సందీప్లు వాళ్ళ ఇంటి వద్ద చలి మంటలు చుట్టూ కూర్చున్నారు .అదే గ్రామానికి చెందిన సాయికుమార్ ద్విచక్ర వాహనం పై స్పీడ్గా రావడం జరిగింది. సందీప్ తో గొడవ పడ్డాడు, ప్రవీణ్ కుమార్ జోక్యం చేసుకొని కొంచెం నెమ్మదిగా పోవచ్చుగా అని అడగగా దీన్ని అవమానంగా భావించిన సాయికు మార్ ఆ సమయంలో అక్కడి నుంచి వెళ్ళిపోయి మరోసారి అక్కడి చేరుకొని ప్రవీణ్ కుమార్ తో మరోసారి గొడవపడి ఎడమ చేతిని నరికేందుకు ప్రయ త్నించాడు ఆ క్రమంలో ఎడమ బొటనవేలు నుండి మణికట్టు వరకు తీవ్రంగా గాయపరిచాడు. ఈ విషయమై లేపాక్షి ఎసఐవతీచ నరేంద్ర , నాగభూషణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గ్రామాల్లో అనవసరంగా గొడవలకు దిగితే చర్యలు తప్పవని ఎసఐవతీచ పేర్కొన్నారు.

## వాసవి మాతకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కందికుంట



కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలో వెలసిన శ్రీ వాసవి మాతకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా మంగళవారం 102 కళాశాలతో ఆర్యవైశ్యులు, వారి కుటుంబ సభ్యులు తిరువీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ గ్రామోత్సవంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్తో పాటు మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి పాల్గొనడం జరిగింది. వాసవిమాత ఆత్మార్పణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టు వస్త్రాలను ఎమ్మెల్యే సమర్పించారు. ఈ సందర్భంగానే ఈ సందర్భంగా అని ఆలయంలో అమ్మవారి ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిఎస్ శర్మ, కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయం వద్ద బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం..



లేపాక్షి మేజర్ న్యూస్ : ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి ఆలయం వద్ద జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ సమితి డిసిపియు మహేష్ ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్త్ అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ద్వారా బాల్య వివాహాలను అరికడదామని ప్రజలకు అవగాహన కల్పించారు, అదేవిధంగా బాల్యవివాహాల పట్ల జరిగే అనర్థాలను ప్రజలకు, పర్యాటకులకు తెలియ జేయడమైనది, ఈ కార్యక్రమంలో ఈవో నరసింహమూర్తి, అర్చకులు, డిసిపియు కార్యాలయ ఓ ఆర్ డబ్ల్యు మేఘన తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీరామ తారక మహా మంత్ర హోమం

రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్: రాయదుర్గం మండలం మల్లాపురం గ్రా మంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం విశిష్ట అద్వైత విశ్వశాం తి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన యజ్ఞ మంటపంలో నేడు అనగా బుధవారం శ్రీరామ తారక మహా మంత్ర హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు శ్రీ రామ్మూర్తి స్వామీజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు 64 రోజుల శ్రీ లక్ష్మీ నారాయణ యజ్ఞంలో భాగంగా 61 రోజు శ్రీరామ శ్రీరామ తారక యంత్ర హోమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు కావున భక్తాదులందరూ పాల్గొని శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు

## కడప ఇజితిమా పోస్టర్ల ఆవిష్కరణ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: స్థానిక జామియా మసీదులో మంగళవారం ముస్లిం సంక్షేమ సంఘం సభ్యులు కడప ఇజితిమాసంబం ధించిన పోస్టర్లను విడుదల చేశారు. కడపలోని పులివెందుల రోడ్డులో గల కొప్పర్తి ఇండస్ట్రీ యల్ ప్రాంతంలో ఈనెల 23, 24, 25 న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల దీనీ ఇజ్తిమా జరుగనున్నట్లు తెలిపారు. రెండు రాష్ట్రాలకు సంబంధించిన ఈ కార్యక్రమానికి లక్షలాది మంది హాజరవుతారని, ప్రతి ముస్లిం సోదరుడు ఈ ఇజితిమాకు రావాలని ఆహ్వానించారు.

## బిజెపి జాతీయ అధ్యక్షుడిగా నవీన్ నియామకంపై హర్షం

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధత, విధేయత, అందరిని కలుపుకొని పోయే వ్యక్తిత్వం కలిగి న నితిన్ నవీన్ బిజెపి జాతీయ అధ్యక్షుడుగా నియామకం జరగడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు జిల్లా బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షులు సోమల ప్రకాష్ తెలిపారు. ప్రజాస్వామ్య విధానాలు పట్ల గౌరవం, సేవాగుణం, క్రమశిక్షణ, పార్టీ సిద్ధాంతాల పట్టని భద్రత కలిగి పార్టీ అభివృద్ధికి కృషి చేసే సాధారణ కార్యకర్త సైతం బిజెపి పార్టీలో ఉన్నత స్థాయి చేరుకోవచ్చని దానికి నిదర్శనం నితిన్ నవీన్ ఎంపిక అని ఆయన అన్నారు, ఆయన నేతృత్వంలో బీజేపీ పార్టీ అన్ని రాష్ట్రాల్లో బలోపేతం చేసి, ప్రతి రాష్ట్రంలోనూ అధికారం సాధించేలా అందరినీ సమన్వయ పరచుకొని కార్యోన్ముఖులను చేయాలని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో వెంకటేష్, నాగభూషణం, నారాయణ, అశోక్ కుమార్, శివకుమార్, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

## చిత్ర పిడుగులు ఆమిదాలగొంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు..

-- చిత్రలేఖనంలో అద్భుత చిత్రాలకు రూపం ఇస్తూ హౌరా అనిపించుకున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు.



మడకశిర రూరల్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర మండలం ఆమిదాలగొంది ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం రోజు విద్యార్థులకు ఉపాధ్యాయులు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు ఈ పోటీలలో భాగంగా విద్యార్థులు మన దేశ గొప్ప గొప్ప మహానుభావుల జాతీయ నాయకుల బొమ్మలను గీసి తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా..ఆమిదాల గొంది ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ..కొత్త విషయాలు తెలుసుకోవడం విద్యార్థి దశలోనే సాధ్యమవుతుంది.ఉపాధ్యాయులు చొరవ చూపి నేర్పితే చదువుతోపాటు వారిలోని ప్రతిభను ప్రపంచానికి తెలిసేలా గర్వపడే విధంగా తీర్చిదిద్దవచ్చని ఆయన పేర్కొన్నారు.

# అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై చర్యలు తప్పవు

**జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**



పుట్టపర్తి. మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు జిల్లాలో ఉచిత ఇసుక సరఫరాను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, పకడ్బందీగా అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జేసి అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. నూతన ఉచిత ఇసుక పాలసీ--2024 నిబంధనల ప్రకారం జిల్లాలో ఇసుక తవ్వకం, రవాణా, సరఫరాలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మండలంలో రెవెన్యూ, పోలీసు, పంచాయతీ, ఇరిగేషన్ శాఖల సమన్వయంతో మండల స్థాయి ఇసుక కమిటీలను ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలన్నారు.ప్రవాహాలకు ఆనుకుని ఉన్న గ్రామాల పరిధిలో వ్యక్తిగత వినియోగం కోసం మాన్యువల్ పద్ధతులు, ఎద్దుల బండ్లు లేదా ట్రాక్టర్ల ద్వారా మనుషుల ద్వారా ఇసుక తవ్వకం, రవాణా చేయడానికి మాత్రమే అనుమతి ఉంటుందని, యంత్రాల ద్వారా తవ్వకం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక అవసరాల కోసం ఇసుక రవాణా చేయాలంటే ఆన్?లైన్ ద్వారా లేదా గ్రామ సచివాలయాల ద్వారా ఉచిత రవాణా పర్మిట్లు పొందిన తరువాతనే రవాణా చేయాలని, అన్ని వాహనాలపై "ఉచిత ఇసుక రవాణా వాహనం" అనే బ్యానర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఇసుక సరఫరా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని, అంతర రాష్ట్ర ఇసుక అక్రమ రవాణాను నిరోధించే మార్గాల్లో ఉన్న చెక్ పోస్టుల వద్ద పోలీసుల సమన్వయంతో కఠిన నిఘా ఏర్పాటు చేయాలన్నారు. అక్రమంగా ఇసుక తవ్వకం, రవాణా, అమ్మకాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. జిల్లాలో ఉన్న ఇసుక రీచ్?లు, ఇసుక తవ్వకాల పరిస్థితులపై సమీక్షించారు. జిల్లాలో ఎక్కడా అక్రమ ఇసుక కార్యకలాపాలు జరగకుండా సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేసి ప్రజలకు అవసరమైన మేరకు ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జేసి పేర్కొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# అహుడ వైస్ చైర్మన్, జెసి శివ్ నారాయణ్ శర్మ సేవలు మరువలేనివి

**బదిలీపై వెళుతున్న ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అహుడ వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మకి ఘన సన్మానం..**
**చైర్మన్ వరుణ్ బెస్ట్ పొలిటీషియన్..**
**కొనియాడిన వైస్ చైర్ పర్సన్ శివ నారాయణ శర్మ..**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** అనంతపురం అహుడ కార్యాలయంలో బదిలీపై వెళుతున్న ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అహుడ వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మకి అహుడ చైర్మన్ టి సి వరుణ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అహుడ చైర్మన్ టి.సి.వరుణ్, అహుడ సెక్రటరీ రామకృష్ణారెడ్డి, అహుడ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అహుడ చైర్మన్ టి.సి.వరుణ్ మాట్లాడుతూ.. ఇంఛార్జి జిల్లా కలెక్టర్, అహుడ వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మ బదిలీపై వెళ్లడం ఊహించలేదని, ఇంఛార్జి జిల్లా కలెక్టర్ నుంచి చాలా విషయాలు నేర్చుకున్నామని, ఆయన సేవలు మరువలేనివన్నారు. తాను చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఇంఛార్జి జిల్లా కలెక్టర్ తో కలిసిమెలిసి పనిచేయడం జరిగిందని, ఇది తాను జీవితాంతం గుర్తించుకునే విషయమన్నారు. ప్రజలకు సేవ చేయడంలో ఇంఛార్జి జిల్లా కలెక్టర్, అహుడ వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మ ముందు వరుసలో ఉంటారని, అహుడ అభివృద్ధికి ఆయన ఎంతగానో కృషి చేశారని, రాష్ట్రస్థాయిలో అహుడ ప్రధానంగా ఎదిగిందన్నారు. అహుడకి మంచి ల్యాండ్ బ్యాంక్ వచ్చేలా చర్యలు తీసుకున్నారని, ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్, అహుడ వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ తాను అహుడ వైస్ చైర్మన్ గా పనిచేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ.. ఆ సమయంలో అధికారులు, సిబ్బంది అందరూ మంచిగా సహకారం అందించారని ఇందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంతకుముందు చాలా తక్కువ టీంతో అహుడ ఉందని, ఐదారు నెలల కిందట కొత్తగా అధికారులు, సిబ్బంది వచ్చారని, ఛైర్మన్, సెక్రెటరీ, అందరూ తనకు చాలా చక్కగా సహకారం అందించారన్నారు. అధికారులు, సిబ్బంది అందరూ కష్టపడి పనిచేయడం కొనసాగించాలని సూచించారు. అహుడలో పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. చైర్మన్ టీసి వరుణ్ బెస్ట్ పొలిటీషియన్ అని కొనియాడారు. ఈ సందర్భంగా అహుడ సెక్రటరీ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అహుడలో వైస్ చైర్మన్ గా శివ్ నారాయణ్ శర్మ, బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి పరిపాలన, రెవెన్యూ పరంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇక్కడ నూతనంగా సిబ్బందిని నియమించారని, బిల్స్, స్టాఫ్ అరియర్స్ పరిష్కారం చేశారని, అహుడకి ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు చేశారని, జిల్లాలో రాష్ట్రంలోనే లేనివిధంగా ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందుకు మంచి పేరు వచ్చిందని, ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఇంఛార్జి జిల్లా కలెక్టర్, అహుడ వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మకి శాలువా కప్పి, జ్ఞాపికలు అందజేసి చైర్మన్, సెక్రటరీ, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అహుడ డీఈ రేవంత్, ఈఓ అరుణ కుమారి, ఏఓ రవిచంద్రన్, ప్లానింగ్ ఆఫీసర్ కేఎండి.ఇషాక్, ఎగ్రికల్చర్ ఇంజినీర్ దుష్యంత్, జీపీఓ హరీష్ చౌదరి, సర్వేయర్ శరత్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విధులలో నిర్లక్ష్యం సహించేది లేదు

**-శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం**
**-జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్**



**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్** :కదిరి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని తలుపుల,ఎన్.పి.కుంట, తనకల్లు పోలీస్ స్టేషన్లను మంగళవారం జిల్లా ఎస్పీఎస్. సతీష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్టేషన్ పనితీరు, కేసుల పురోగతిపై సమగ్ర తనిఖీ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, రిజిష్టర్లు, కేసు రికార్డు లు, పెండింగ్లో ఉన్న కేసుల స్థితి, దర్యాప్తు పురోగతిని ఎస్పీ పరిశీలించి, సంబంధిత అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. తలుపుల, ఎన్.పి. కుంట, తనకల్లు మండలాలలో నేరాల పరిస్థితిని సమీక్షించారు.ప్రతి కేసు దర్యాప్తు చట్టబద్ధమైన విధానంలో, సాక్ష్యాధారాల ఆధారంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి సిబ్బంది బాధ్యతగా పని చేయాలని తెలిపారు. రాత్రి వేళల్లో గస్తీలు పెంచి చోరీలను నివారించాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవా లని ఆదేశించారు పేకాట, మట్కా, గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలకు పూర్తిగా నిర్మూలించేలా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అవినీతి వంటి చర్యలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావు ఇవ్వకూడదని, విధుల పట్ల నిబద్ధతతో పని చేయాలని హెచ్చరించారు.ఎవరి నిర్లక్ష్యం వల్ల ప్రజలకు ఇబ్బంది కలిగినా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.స్టేషన్ పరిధిలో చట్టం, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలతో ఎల్లప్పుడూ సమన్వయం కొనసాగించాలని, "ప్రజల విశ్వాసమే పోలీసులకు నిజమైన బలం" అని ఎస్పీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్టేషన్ ప్రాంగణం, లాకప్ గది, కంప్యూటర్ రూమ్, వాహన పార్కింగ్ స్థలం, పట్టుబడిన ద్విచక్ర వాహనాలను పరిశీలించి అవసర మైన సూచనలు చేశారు.తనిఖీ అనంతరం స్టేషన్ సిబ్బందితో సమావేశమై విధి నిర్వాహణలో క్రమశిక్షణ, నిబద్ధత ప్రాముఖ్యతపై దృష్టి సారించాలని,సిబ్బంది సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురా వాలని సూచించారు.జిల్లా ఎస్పీ వెంట కదిరి డిఎస్పిశివనారాయణ స్వామి,సిఐ నాగేంద్ర, ఎస్సై లు, ఎస్సైలు చెన్నయ్య , సుమతి, కృష్ణమూర్తి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ కార్యాలయంలో 'నేటి తెలుగు దినపత్రిక సూర్య' క్యాలెండర్ ఆవిష్కరణ!!



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.అనంతపురం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ పి. జగదీష్, నేటి తెలుగు దినపత్రిక సూర్య క్యాలెండర్?ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్య దిన పత్రిక ప్రతినిధులను ఎస్పీ అభినందించారు.సత్య నిర్ధారణతో కూడిన వార్తలను ప్రజల ముందుకు తీసుకెళ్తూ, సమాజంలో నెలకొన్న సమస్యలను నిర్భయంగా వెలికితీసి, సానుకూల దిశలో పరిష్కారానికి తోడ్పడుతున్న నేటి తెలుగు దినపత్రిక సూర్య పాత్ర ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ జగదీష్ పేర్కొన్నారు. ప్రభుత్వం,ప్రజల మధ్య వారధిగా పనిచేస్తూ, ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ విశ్వసనీయతను నిలుపుకుంటున్న దినపత్రికగా సూర్య తనదైన ముద్ర వేసిందని కొనియాడారు.సామాజిక బాధ్యతతో కూడిన జర్నలిజాన్ని కొనసాగిస్తూ, ప్రజలకు సకాలంలో నిజాలను తెలియజేయడంలో సూర్య దినపత్రిక చేస్తున్న సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సూర్య దినపత్రిక బృందానికి జిల్లా ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సూర్య దినపత్రిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# పూత దశలో చీడపీడల నివారణకు జాగ్రత్తలు అవసరం

**జిల్లా ఉద్యాన అధికారి చంద్రశేఖర్**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** జిల్లాలోని మామిడి తోటలు పూత దశలో ఉన్నందున ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో బూడిద తెగులు, తేనె మంచు పురుగు మరియు ఇతర చీడపీడలు సోకకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. బూడిద తెగులు సోకిన తోటల్లో పువ్వు కాడలపై బూడిద ఏర్పడి పిందెలు పడకపోవడం జరుగుతుందన్నారు. దీని నివారణకు హెక్సాకోనజోల్ 2 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు.తేనె మంచు పురుగు మరియు ఇతర రసం పీల్చే పురుగులు గమనించినట్లయితే ఇమిడాక్లోప్రైడ్ 0.5 మి.లీ. లేదా థయామెథాక్సామ్ 0.3 గ్రాములు లేదా ఎథిప్రోల్ 1.5 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. పూత 75 శాతం వరకు వికసించిన దశలో ఎలాంటి చీడపీడలు గమనించని పరిస్థితుల్లో మందులు పిచికారి చేయకూడదని స్పష్టం చేశారు. పిందెలు జొన్న గింజ, బఠాణీ లేదా గోలికాయ పరిమాణంలో ఉన్నప్పుడు రాలిపోతున్నట్లయితే ప్లానోఫిక్స్ 3 మి.లీ.ని 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. పాదుల్లో తేమను గమనించి అవసరమైతే ఒక అరతడి ఇవ్వాలన్నారు.వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉద్యాన శాఖ సూచనలను పాటిస్తూ రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని పంటను కాపాడుకోవాలని కోరారు.

## పోతుకుంటలో
# చర్చి ధ్వంసం

-- మతం ముసుగులో రాజ్యాంగ విలువలపై దాడి : బీఎస్పీ



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:**ధర్మవరం మండలం పోతుకుంట గ్రామంలో ఉన్న బిర్సేబా ఆరాధన మందిరాన్ని గుర్తుతెలియని దుండగులు మతం ముసుగులో ధ్వంసం చేసిన ఘటనను బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటన భారత రాజ్యాంగం హామీ ఇచ్చిన మత స్వేచ్ఛ, వ్యక్తి భద్రత, ప్రజాస్వామ్య విలువలపై జరిగిన ఘోర దాడిగా బీఎస్పీ ధర్మవరం ఇంచార్జి సాకే వినయ్ కుమార్ పేర్కొన్నారు.చర్చి ధ్వంసం ఘటన అనంతరం బీఎస్పీ నాయకులు పోతుకుంట గ్రామానికి చేరుకొని చర్చిని సందర్శించారు. అక్కడి పరిస్థితులను పరిశీలించి బాధితులతో మాట్లాడారు. అనంతరం చర్చి ప్రాంగణంలో క్రైస్తవ పాస్టర్లు, ప్రజాసంఘ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, మతం ముసుగులో జరుగుతున్న ఇలాంటి దాడులను ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏమాత్రం సహించకూడదని, రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడిన దోషులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే చర్చికి జరిగిన నష్టాన్ని ప్రభుత్వం పూర్తిగా పూరించాలని, స్థానిక ఎమ్మెల్యే శ్రీ సత్య కుమార్ యాదవ్ ఈ అంశంపై తక్షణమే స్పందించి బాధితులకు భరోసా కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో సీపీఎఫ్ అధ్యక్షుడు అభినయ్ దర్శన్, పాస్టర్ జాన్ డానియల్, మేరీ మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా ఈ చర్చిని శాంతియుతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ చర్చికి తొలి వ్యవస్థాపకుడు స్వర్గీయ రాబర్ట్ కెనడీ అని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కేశగాళ్ల శీనా, ధర్మవరం యునైటెడ్ పాస్టర్స్ వెల్ఫేర్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు షేక్ మోసెస్, సెక్రటరీ సుధాకర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ సొలొమోను, ట్రెజరర్ గ్రేసయ్య, రాష్ట్ర క్రైస్తవ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఈటెల స్వామిదాసు, సీపీఎఫ్ అధ్యక్షుడు అభినయ్ దర్శన్, ఐప్రాఫ్సా, బీఎస్పీ నాయకులు సాకే హరి, రామాంజనేయులు, బోర్డు సభ్యుడు థామస్ రెడ్డి, కోలా ప్రసాద్, జిల్లా పాస్టర్ డి. జాన్ డానియల్, మేరీ (డి. రాబర్ట్ కెనడీ భార్య), వారి కుమారులు ఎఫ్రోన్, సిమ్యోన్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిమర్రిలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం



తాడిమర్రి మేజర్ న్యూస్ :- శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మ బలిదానం చేసిన పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని, మంగళవారం తాడిమర్రి మండల కేంద్రంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్యులు "వాసవి ఆత్మర్పణ దినోత్సవాన్ని" అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ వేడుకల్లో స్థానిక ఆర్యవైశ్యులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి విగ్రహాన్ని రంగురంగుల పుష్పాలతో మనోహరంగా అలంకరించిన పల్లకిలో కొలువుదీర్చారు. మంగళ వాయిద్యాలు, భజనల నడుమ గ్రామంలో అమ్మవారి గ్రామోత్సవం మంగళ కేసన్న యల్లప్ప మేళాలతో నిర్వహించారు. వీధివీధినా భక్తులు హారతులు ఇస్తూ దేవికి నీరాజనాలు అర్పించారు.ఊరేగింపు అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. అభిషేకం పవిత్ర నదీ జలాలను కలశాలలో తెచ్చి మూలవిరాట్?కు శాస్త్రోక్తంగా అభిషేకం చేశారు. అలంకరణ అనంతరం అమ్మవారిని వివిధ రకాల పుష్పాలు, ఫలాలతో నయనానందకరంగా అలంకరించారు. మహామంగళహారతి అర్చకుల వేద మంత్రోచ్ఛారణల మధ్య మహామంగళహారతి ఇచ్చి, భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ వేడుకలను పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్యులు, భక్తులు ఈ ప్రసాదాన్ని స్వీకరించారు. కుల బాంధవ్యాలను చాటుతూ ఆర్యవైశ్య సోదరులందరూ ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు. . ఈ కార్యక్రమం ముంటి మడుగు వినోద్ కుమార్ వెంకట ప్రసాద్ , శ్రావణ్ కుమార్ , ప్రవీణ్ కుమార్ , గాధంసేట్టి కృష్ణ మూర్తి, వీరబొమ్మ సత్య నారాయణ , కృష్ణం శ్రీనివాసులు , ముంటి మడుగు శంకరయ్య , గాధంసేట్టి శివ , రేనిగుంట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిఎల్ఎన్ స్వీట్స్ లడ్డు బాబు అండర్-12 అబ్బాయిలకు క్రికెట్ బ్యాటింగ్ గ్లోవ్స్ అందజేత



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆర్డిటి స్పోర్ట్స్ సెంటర్ ధర్మవరంలో క్రికెట్ ప్రాక్టీస్ చేస్తున్న ఇద్దరు అబ్బాయిలకు క్రికెట్ బ్యాటింగ్ గ్లోవ్స్ స్పాన్సర్ చేసిన జి ఎల్ ఎన్ స్వీట్స్ యజమాని లడ్డుబాబు ఇటీవల పూర్తయిన అండర్-12 మండల స్థాయి టోర్నమెంట్?కు లడ్డూ బాబు ట్రోఫీలను కూడా అందించారు అని క్రికెట్ కోచ్ రాజశేఖర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అండర్-12 టోర్నమెంట్ చివరి ఆట చూస్తున్నప్పుడు లడ్డూ బాబు ఆర్డీటీ ధర్మవరం జట్టు ఆటగాళ్ళు ఎం రాజా, పి లోహితాక్షల ప్రదర్శనలకు ముగ్ధుడై, వారికి క్రికెట్ బ్యాటింగ్ గ్లోవ్స్ ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. తాను గతంలో హామీ ఇచ్చినట్లుగా, ధర్మవరంలోని ఆర్?డిటి స్పోర్ట్స్ సెంటర్?లో ఎం రాజా, పి లోహితాక్ష ఇద్దరికీ క్రికెట్ బ్యాటింగ్ గ్లోవ్స్?ను బహుకరించడం జరిగిందన్నారు. లడ్డు బాబు ఆర్ డి టి సంస్థను అడిటి క్రీడలలో పిల్లల అభివృద్ధి పట్ల చూపుతున్న అంకితభావాన్ని ప్రశంసించారు. పిల్లలకు సహాయం చేయడానికి తన సంసిద్ధతను వ్యక్తం చేశారు. అనంతరం కోచ్ రాజశేఖర్ కృతజ్ఞతలను తెలియజేశారు.

## బకాయిల చెల్లింపులు సాంకేతిక లోపాలను సరి చేయాలి...

ఎస్ టి యు ఏపీ జిల్లా ఆర్థిక కార్యదర్శి జయకృష్ణ డిమాండ్..



హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:- కరువు భత్యం చెల్లింపులో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులను తొలగించి ప్రతి ఉద్యోగకి కరువు బత్యం బకాయిలు అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్ టి యు ఏపీ జిల్లా ఆర్థిక కార్యదర్శి జయకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సంబంధించిన కరువు భత్యం బకాయిల చెల్లింపులలో సాంకేతి కారణాలతో తీవ్ర అసమానతలు నిలుకున్నాయని ముఖ్యంగా సిపిఎస్ ఉద్యోగులకు ఒకటి లేదా రెండు విడుదలకే పరిమితం అయ్యాయని కొందరికి ఒక్క విడత కూడా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కావున వెంటనే స్పందించి సి ఎఫ్ ఎం ఎస్ లలో డిఏ బిల్లులు రీ సబ్మిషన్ ఆప్షన్ను అందుబాటులోకి తేవాలని కోరారు. కొంతమంది డి డి ఓ లు బిల్లులు సబ్మిట్ చేసినప్పటికీ వివిధ రకాల కారణాలతో ట్రెజరీ అధికారులు బిల్లులను రిజెక్ట్ చేయడం రిజెక్ట్ చేయబడిన బిల్లులను రీ సబ్మిట్ చేసే అవకాశం డిడిఓ లకు కల్పించకపోవడం జరిగిందన్నారు.ఈ సమస్యలను తొందరగా పరిష్కరించి ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు..

## సమాజ నిర్మాణానికి సూర్య దినపత్రిక ఎంతో తోడ్పడుతుంది..

-జిల్లా ఉపాధ్యక్షుడు నగేష్ నాయుడు



**రామగిరి మేజర్ న్యూస్:** సమాజంలో ప్రజలను చైతన్యవంతం చేస్తూ సమాజ నిర్మాణానికి సూర్య దినపత్రిక ఎంతో తోడ్పాటును అందిస్తోందని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటుందని కార్మిక జిల్లా ఉపాధ్యక్షుడు నాగేష్ నాయుడు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సూర్యా దినపత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్తాపత్రికలు కేవలం వార్తలే కాకుండా సంస్కృతి ,సంప్రదాయాలు ,సామాజిక అంశాలను తెలియజేస్తాయి అని ,తెలుగు మాట్లాడే ప్రజలకు సమాచారానికి ముఖ్యమైన వనరులు వార్తాపత్రికలే అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సూర్య దినపత్రికలో వచ్చే కథనాలు సమాజ అభివృద్ధికి ఎంతో తోడ్పాటును అందిస్తున్నాయి అని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టిడిపి నాయకులు పేపర్ శ్రీనివాసులు, పూజారి అక్కులప్ప, రామగిరి సూర్య రిపోర్టర్ మధుసూదన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ డిమాండ్‌తోనే పిల్లకాలవల మరమ్మతు

-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గౌని ప్రతాప్ రెడ్డి



రాయదుర్గం, మేజర్ న్యూస్: మండలంలోని వేపరాల చెరువులో మట్టిదందాకు పాల్పడిన వారు గత రెండు వారాల క్రితం ఆయకట్టుకు సంబందించిన పిల్లకాలవలను ధ్వంసం చేశారని, మట్టి దందాను నివారించి, వెంటనే పిల్లకాలవల మరమ్మత్తు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ మేరకు కాలవల మరమ్మత్తు చేయడం అభినందనీయమని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గౌని ప్రతాప్ రెడ్డి అన్నారు. మండలంలోని వేపరాల చెరువును ఆయన మంగళవారం పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్వంసం చేసిన 50 మీటర్ల మేర పిల్లకాలవల మరమ్మత్తు వెంటనే చేయించడం ఆ అధికారుల పనితీరుకు దర్పం పడుతుందన్నారు. కాలవల మరమ్మత్తు ద్వారా ఆయకట్టు రైతులందరికీ సాగునీరు అందుతాయన్నారు. రైతుల సమస్యలపై తాను పోరాటం చేస్తున్నానని, సమస్యలు వస్తే తనకు ఫోన్ చేయాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకుడు వన్నూరప్ప, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వసంత గౌడ్, జగన్ మోహన్ రెడ్డి, నల్లంపల్లి వీరారెడ్డి, మహబూబ్ భాష , రఫీక్ తో పాటు ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## బిజెపి జాతీయ అధ్యక్షుని కలిసి అభినందనలు తెలిపిన రమణాచారి



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షునిగా ఎన్నికైన నితిన్ నబీన్ ధర్మవరం పట్టణానికి చెందిన రమణాచారి కలిసి అభినందించారు. మంగళవారం ఢిల్లీకి వెళ్లిన రమణాచారి బిజెపి నూతన అధ్యక్షతన కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నితిన్ నవీన్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ మరింత అభివృద్ధి సాధిస్తుందని రమణ చారి తన ఆకాంక్షను వ్యక్తం చేశారు.

## యోగి వేమన అందరికీ ఆదర్శప్రాయుడు

- హెడ్మాస్టర్ నాగప్ప




ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : యోగివేమన అందరికీ ఆదర్శప్రాయుడని హెడ్మాస్టర్ నాగప్ప తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎల్సీకే పురంలో పురపాలక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో వేమన పద్యాల పై విద్యార్థులకు పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వేమన పద్యాల పై ప్రతిభ ఘనపరిచి గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మెమొంటోలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. తొలుత హెడ్మాస్టర్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగివేమన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. యోగి వేమన తన పద్యాల ద్వారా సమానత్వం, సత్యం, నైతికత, మానవ విలువలు వంటి అంశాలను ప్రజలలో నాటిన మహనీయుడని అన్నారు. కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా సమాజ సంస్కరణకు తన సాహిత్యాన్ని ఆయుధంగా మలిచిన యోగి వేమన బోధనలు నేటి సమాజానికి కూడా ఎంతో అవసరమని తెలిపారు. నేటికీ యోగివేమన పద్యాలు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దళితుల సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట

**- గత వైసీపీ ప్రభుత్వం లో 210మంది దళితులను పొట్టనపెట్టుకున్నారు.**
**- కూటమి పాలనలోనే దళితుల ఆత్మగౌరవం, హక్కులు, పథకాలు రక్షించబడుతున్నాయి.**
**- వైసీపీనాయకుల అసత్య ప్రచారాలపై ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు వ్యాఖ్యలు.**



మడకశిర, మేజర్ న్యూస్:గతజగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో 210మంది దళితులను పొట్టన పెట్టుకున్నారని అటువంటి వైసీపీ నేతలు నేడు దళితుల గురించి, దళితుల ఆత్మగౌరవం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని,. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన వివాదానికి రాజకీయ రంగు పులిమి, ఆ వివాదాన్ని ఎమ్మెల్యేకు ముడిపెట్టి నీచ రాజకీయాలకు పాల్పడడం వైసీపీ నేతల దిగజారుడు రాజకీయాలకు నిలువుటద్దం అని శ్రీ సత్య సాయి జిల్లా తెదేపా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ,జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో దళితులను ఊచకోత కోసిన విషయాన్ని వైసీపీ నేతలు మరచిపోయినట్టు నటిస్తున్నారు. ఈ రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా దళితులు ఎవరూ ఆ అమానవీయ ఘటనలను నేటికీ మరచిపోలేదన్నారు.. వైసీపీ పాలనలో దళిత మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు, దుర్మార్గాలపై చర్చించే దమ్ము వైసీపీ నేతలకు ఉందా?. దళితుల ఆత్మగౌరవం గురించి మాట్లాడే వైసీపీ నేతలకు అసలు మనస్సాక్షి అనేది ఏమైనా ఉందా? దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దారుణంగా హత్య చేసి, శవాన్ని డోర్ డెలివరీ చేసి, ఈ విషయాన్ని ఎవరికీ చెప్పవద్దని బాధిత కుటుంబాన్ని బెదిరిస్తే....తనపై జగన్మోహన్ రెడ్డి, వైసీపీ పార్టీ నేటికీ ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదన్నారు.కూటమి పాలనలో ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణలో ఒక వ్యక్తి చనిపోతే దానిని ప్రభుత్వ హత్య అని, ప్రభుత్వంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని జూపూడి ప్రభాకర్ లాంటి సెల్ఫ్ డిక్లేర్డ్ మేధావి మాట్లాడడం చాలా హాస్యాస్పదమన్నారు.. పులివెందులలో నాగమ్మ హత్యకు సంబంధించి జగన్మోహన్ రెడ్డిపై కేసుపెడదామా? డాక్టర్ సుధాకర్ మరణానికి కారణం అప్పటి ప్రభుత్వమే...దానికి కూడా జగన్ పై కేసుపెడదామా? డాక్టర్ అచ్చెన్న మరణానికి కారణం వైసీపీ ప్రభుత్వమే జగన్ పై కేసుపెడదామా జూపూడి? రేపల్లె రైల్వే స్టేషన్ లో ఒక దళిత గర్భిణిపై తన భర్త, పిల్లల ఎదుట అత్యాచారం జరిగిన ఘటనపై ఎవరిపై కేసు పెట్టాలి? దళితులపై అడుగడుగునా దాడులు, అవమానకర ఘటనలు, హత్యలు, అత్యాచారాలు జరిగితే ఆ ఐదేళ్లు ఏ కలుగులో దాక్కున్నావ్ జూపూడి ప్రభాకర్?అంటూ ఆయన ప్రశ్నించారు.

రౌడీషీటర్లకు డీజీపీ అపాయింట్మెంట్ ఎందుకో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం జగన్మోహన్ రెడ్డిపై ఉందన్నారు..గత వైసీపీ ఐదేళ్ల పాలనలో దళితులకు అన్యాయం జరుగుతుంటే వైసీపీ దళిత నేతలు మొండితోక అరుణ్ కుమార్, జూపూడి ప్రభాకర్, మేరుగ నాగార్జున, కైలే అనిల్ కుమార్, సుధాకర్ లాంటి వాళ్లు ఏ ఒక్కరూ నోరు ఎందుకు మెదపలేదో ప్రజలకు సమాధానం చెప్పగలరా? అంటూ ఆయన ప్రశ్నించారు.జగన్మోహన్ రెడ్డికి ఈడీ పేరు చెబితే వెన్నులో వణుకు పుడుతోందని, ఈడీ అధికారులు తన దగ్గరకు ఏ క్షణమైనా రావొచ్చు అని భయంతో కాలం వెళ్లబుచ్చుతున్నాడన్నారు. అందుకే తన పార్టీ నేతలను హడావుడిగా పిలిచి ప్రజలను తప్పుదోవ పట్టించే కార్యక్రమాలు చేయాలని జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు ఇచ్చాడన్నారు.. దీంతో వైసీపీ నేతలు డీజీపీ ఆఫీసు దగ్గర హడావుడి చేసి, దళితుల కోసం వైసీపీ నిలబడుతుందనే ఒక అబద్ధాన్ని ప్రజలకు నూరిపోయాలని ప్రయత్నాలు చేశారని, కానీ వీటిని ప్రజలు ఎవరూ నమ్మడానికి సిద్ధంగా లేరన్నారు.. తప్పు చేసిన వాళ్ల దగ్గరకు చట్టం ఏదో ఒకరోజు వచ్చి తీరుతుందన్నారు.. జగన్మోహన్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళితులు ఎవరూ వైసీపీ అబద్దాలను నమ్మవద్దని..వాళ్ల చేతుల్లో బలికావొద్దన్నారు.. కూటమి పాలనలో దళితుల హక్కులు, చట్టాలు, ఆత్మగౌరవం అన్నీ పరిరక్షించబడుతున్నాయన్నారు.

## గిరిజనుల హక్కుల సాధన కోసం

## ఫిబ్రవరి 1న చర్చా వేదికకు తరలిరండి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : గిరిజన హక్కుల సాధనే లక్ష్యంగా.. భవిష్యత్తు పోరాటాల రూపకల్పన కోసమే ఫిబ్రవరి 1న అనంతపురం నగరంలోని ఎన్జీవో హోమ్ లో నిర్వహించనున్న చర్చా వేదికకు జిల్లా వ్యాప్తంగా గిరిజనులు తరలివచ్చి జయప్రదం చేయాలని గిరిజన ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గర్మ మల్లికార్జున నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చర్చా వేదిక కరపత్రాలను జిల్లా గౌరవ అధ్యక్షులు వి. గోవింద నాయక్ అధ్యక్షతన విడుదల చేశారు.ఈ సందర్భంగా గర్మ మల్లికార్జున. నాయక్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్నా గిరిజనులు, గిరిజన ఉద్యోగులు, మహిళల పైన అనేక దాడులు, లైంగిక వేధింపులు, ఆత్యా చారాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మైదాన ప్రాంత గిరిజనులకు చట్టసభలలో రాజకీయ రిజర్వేషన్ కల్పించి పెరిగిన గిరిజన జనాభాకు అనుగుణంగా గిరిజనుల రిజర్వేషన్ శాతం 6 శాతం నుండి 12 శాతానికి పెంచాలని, గిరిజన నిరుద్యోగులకు ఉపాధి కల్పించి వారికి సబ్సిడీ రుణాలు ఇవ్వాలని,గిరిజన గ్రామాలలో గిరిజన తండాలలో మౌలిక సౌకర్యాలు కల్పించి ఆయా పంచాయతీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిపిఎసచవతీతీచస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ నాయక్,గౌరవ అధ్యక్షులు డి. నారాయణస్వామి నాయక్,డి. రామ నాయక్, మహిళా అధ్యక్షురాలు యస్.శోబాబాయి,ఎరికల శ్రీనివాసులు,దళిత నాయకులు సాకే శివ శంకర్, వై.వెంకటరామయ్య, భారత్ బంజారా బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రాజ్ కుమార్ నాయక్ , జిపిఎసచవతీతీచస్ నాయకులు యస్. రమేష్ నాయక్ ఎర్రి స్వామి నాయక్,భాస్కర్ నాయక్, కేశవ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు రాయితీ సొమ్ము విడుదల చేయాలి

**- రాష్ట్ర పరిశ్రమల శాఖ అడిషనల్ డైరెక్టర్ కు డివిఎంసి సభ్యులు విజ్ఞప్తి**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : పరిశ్రమల శాఖ ద్వారా సబ్సిడీ రుణాల ద్వారా వాహనాలు పొందిన ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు రాయితీ సొమ్మును వెంటనే విడుదల చేయాలని అనంతపురం డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరీ కమిటీ సభ్యులు లోలూరు కుల్లాయప్ప మంగళగిరి ఏపీఐఐసీ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ డైరెక్టర్ రామలింగేశ్వర రాజును మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుల్లాయప్ప మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత కరువు జిల్లా అయిన అనంతపురంలో ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులు.. పరిశ్రమల శాఖ ద్వారా వాహనాలు రాయితీ కింద కొనుగోలు చేసి ఉపాధి నిమిత్తం వాహనాలు నడుపుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. అయితే 2021 సంవత్సరం నుంచి నేటి వరకు కూడా ఇండస్ట్రియల్ డిపార్ట్మెంట్ సంబంధించి చాలామందికి ప్రభుత్వ సబ్సిడీ సొమ్ము.. రుణ ఖాతాలకు జమ కాలేదు, దీనివల్ల బ్యాంకులు నెలవారి కంతులు కట్టలేక దళితులు చాలా ఇబ్బందులు పెడుతున్నారని, వెంటనే రాయితీ సొమ్మును విడుదల చేయాలని డైరెక్టర్ ను ఆయన కోరారు. డైరెక్టర్ స్పందిస్తూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత తొందరగా న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.

### గుంతకల్లు రైల్వే డివిజన్‌కు

## రూ.2 లక్షల జీఎం అవార్డు



**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:**దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ గుంత కల్లు డివిజన్ బళ్ళారి-గుంతకల్లు-డోన్-నంద్యాల సెక్షన్ కు రెండు లక్షల రూపాయల అవార్డును ప్రకటించారు. రైల్వే భద్రతా తనిఖీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గుంతకల్లు డివిజన్ పరిధిలోని బళ్ళారి-గుంతకల్లు-డోన్-నంద్యాల సెక్షన్ లో తనిఖీలు నిర్వహించిన సాయంత్రం 05:30 గంటలకు నంద్యాల చేరుకున్నారు. అనంతరం గుంతకల్లు డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా, ఆయా విభాగాలకు చెందిన సంబంధిత అధికారులతో మాట్లాడుతూ గుంతకల్లు డివిజన్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఇదేస్ఫూర్తితో పనిచేస్తూ రైల్వేబోర్డు నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. తనిఖీలు మంగళవారం నిర్వహించిన గుంతకల్లు డివిజన్ సెక్షన్లకు రెండు లక్షల రూపాయల అవార్డును ప్రకటించారు.

## ధర్మవరం మున్సిపల్ కమిషనర్ గా వెంకటరమణయ్య

**- నేడు బాధ్యతలు స్వీకరణ**



శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం మునిసిపల్ కమిషనర్ గా వెంకట రమణయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన ప్రమోద్ కుమార్ గత ఏడాది ఆగస్టు నెలాఖరున పదవీ విరమణ పొందారు. దీంతో మున్సపల్ ఇంజనీర్ సాయి కృష్ణ ఇన్చార్జి బాధ్యతలు చేపట్టారు. ఎట్టకేలకు వెంకటరమణయ్య ధర్మవరం మున్సిపల్ కమిషనర్ గా బాధితులు స్వీకరించేందుకు గ్రీన్ సిగ్నల్ లభించింది. బుధవారం మున్సిపల్ కమిషనర్ గా బాధితులు స్వీకరించనున్నట్లు మున్సిపల్ యంత్రాంగం పేర్కొంది. మున్సిపల్ యంత్రాంగం కొత్త కమిషనర్ కు స్వాగతం పలకడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా స్వర్ణ వార్డు పట్టణ మేనేజర్ గా అశ్వత్థ నారాయణ కూడా బుధవారం బాధ్యతలు తీసుకోనున్నారు. ఈయన కళ్యాణదుర్గం నుంచి బదిలీపై ధర్మవరం మున్సిపాలిటీకి వస్తున్నారు.

## రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



అనంతపురం, మేజర్ న్యూస్, నగరంలోని రహమత్ నగర్ అండర్పాస్ బ్రిడ్జి పైన రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే ఎస్సై వెంకటేష్ తెలిపారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు సంఘటన స్థలాన్ని మంగళవారం ఉదయం ఆయన పరిశీలించారు. గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి చెందినట్లు స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలాన్ని ఇష్టంగా పరిశీలించామని ఆయన వెల్లడించారు. మృతుడు 30 నుంచి 35 సంవత్సరాల లోపు ఉన్నాడని తెలిపారు. నలుపు రంగు టీ షర్ట్ బ్లూ కలర్ లోయర్ ధరించి ఉన్నాడని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించడం జరిగిందన్నారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యేను కోరిన గ్రామస్తులు



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:- పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం ప్రజా వేదికలో కుందుర్పి మండలకేంద్రంలో జరుగుతున్నా శ్రీ లక్ష్మి వెంకటేశ్వ రస్వామి బ్రహ్మోవ త్సవాలకు అమిలినేని సురేంద్రబాబు ని కుందుర్పి గ్రామ పంచాయతీ తరుపున ఘనంగా ఆహ్వానించిన పెద్దలు,నాయకులు, యువకులు, అలాగే కుందుర్పి మండల కేంద్ర ప్రజలు త్రాగు నీటి సమస్యను ఎమ్మెల్యే ద్రుష్టికి తీసికొనిపోయిన గ్రామస్తులు, వెంటనే స్పాందిస్తూ అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో మాట్లాడి మంగళవారం నుండి బ్రహ్మోత్సవాలు ముగిసేవరకు ప్రతి రోజు శ్రీరామిరెడ్డి నీళ్లు ఇవ్వండి అని ఆదేశించారు. అందుకు అక్కడికి వచ్చిన నాయకులు,పెద్దలు, ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు.



## సమాన పనికి సమాన వేతనం అందించాలి

### సిఐటియు నాయకులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆదేశాలు, కార్మికచట్టాల మేరకు స్థానిక పంచాయతీ కార్మికులందరికీ సమానపనికి సమానవేతనం అందించాలని, కార్మిక చట్టాల మేరకు వారికి అందిం చాల్సిన సౌకర్యాలు కల్పించాలని మంగళవారం సిఐటియు నాయకులు పంచాయతీ సెక్రటరీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక పంచాయతీ పరిధిలో సుమారు 22 మంది విధులు నిర్వహిస్తున్నారని, 2024 సంవత్సరంలో గ్రామపంచాయతీ తీర్మానం మేరకు నెలకు 8000 రూపాయల జీతం అందేలా ఉత్తర్వులు జారీ చేశారని, కాగా కొందరికి మాత్రమే 8000 రూపాయలు జీతం ఇస్తూ మిగిలిన వారికి తక్కువ జీతాలు ఇస్తున్నారన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2026-27 నుంచి కార్మికులందరికీ సమానపనికి సమాన వేతనం ద్వారా 25 వేల రూపాయలు జీతం ఇవ్వాలని, ఈ మేరకు పంచాయతీ తీర్మానం చేయాలని అలాగే కార్మికులకు పిఎఫ్, ఈ ఎస్ ఐ,ఆరోగ్యభద్రతా పరికరాలు, వంటి సౌకర్యాలు అందించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఫిబ్రవరి 10 నుండి సమ్మెబాట పట్టనున్నట్లు వారు హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బాబ్జాన్, సిఐటియు నాయకులు, పంచాయతీ కార్మికులు, పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకుడు మృతి

**- నివాళులర్పించిన ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి**
**- మృతుడు కుటుంబానికి రూ. 10వేలు ఆర్థిక సాయం**



అనంతపురము, మేజర్ న్యూస్ : గార్లదిన్నె మండల మండల కేంద్రానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు లాలు మంగళవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఎడిసిసి బ్యాంక్ చైర్మన్, శింగనమల నియోజకవర్గం దిసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి .. వెంటనే మృతుడు లాలు ఇంటికి చేరుకుని.. నివాళులర్పించి.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. టిడిపి సీనియర్ నాయకుడు లాలు పార్టీ కోసం ఎంతో పని చేశారని, అతని కుటుంబానికి అన్ని విధాలు అండగా ఉంటానని తెలియజేశారు. అనంతరం లాలు కుటుంబ సభ్యులకు రూ.10,000 ఆర్థిక సహాయం ముంటిమడుగు కేశవరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గేట్ కృష్ణారెడ్డి, పకీరప్ప ,గుర్రం శీన ,రామాంజనేయులు, శివ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన

### జిల్లా వ్యవసాయ అధికారి ఎం రవి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కందుల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎం రవి తెలిపారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో జరుగుతున్న కందుల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి ఎం రవి ఏ డి ఏ ఎస్ సత్యనారాయణతో కలిసి మంగళవారం పరిశీలించారు. కేంద్రంలో కంది నిల్వల నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మార్క్ ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో క్వింటాల్ రూ.8వేల మద్దతు ధరతో రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నామని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మార్క్ఫెడ్ డిఎంతో ఫోన్లో మాట్లాడుతూ గోనెసంచులు అందుబాటులో ఉండేలా, కొనుగోలు చేసిన కందుల నిల్వల తరలింపుకు సత్వర చర్యలు చేపట్టాలని తెలిపారు. అంతకు మునుపు ఎరువుల దుకాణ దారులు కొత్తగా బాధ్యతలు తీసుకున్న జిల్లా వ్యవసాయ అధికారి ఎం రవిని శాలువాతో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు, ఏఈఓ వెంకటనారాయణ, రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు పెండింగ్‌లో ఉన్న 18 నెలల కూరగాయల బిల్లులను ఇవ్వాలి

### ఏఐటియుసి



కదిరి, మేజర్ న్యూస్ : అంగన్వాడీలకు ఇవ్వాల్సిన కూరగాయల పాత బకాయిలు వెంటనే చెల్లించాలని మంగళవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కదిరి ప్రాజెక్ట్ సిడిపిఓ రాధిక కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ 2021 ఆగస్టు నుంచి 2022 సెప్టెంబర్ వరకు అదే విధంగా 2023 ఫిబ్రవరి నుండి 2024 వరకు కూరగాయల కు సంబంధించిన 18 నెలల బిల్లులు అప్ప టిలో ఉన్న సిడిపిఓ నిర్లక్ష్యం కారణంగా దాదాపు కదిరి ప్రాజెక్టు అర్బన్ రూరల్ పరిధిలో ఏ ఒక్క సెంటర్ కి కూడా కూరగాయల బిల్లులు మంజూరు చేయలేదన్నారు. నాటి నుంచి సిడిపిఓ, పీడీలకు మాసమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకుపోయినా పెండింగ్ బిల్లులు మంజూరు కాలేదన్నారు. కనీసం పట్టించుకునే నాథుడే కరువయ్యాడని అంగన్వాడీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో పనిచేసిన సిడిపిఓ లా తప్పిదం వల్ల దాదాపు 18 నెలలు పెండింగ్ బకాయిలు నిలిచిపో వడం వల్ల అంగన్వాడీ కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, పిడి స్పందించి పెండింగ్ లో ఉన్న కూరగాయల బిల్లును వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కదిరి నియోజకవర్గ కార్యదర్శి పవన్, ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మధునాయక్, మాబున్నీసా, భాగ్యమ్మ, సుశీల, శకుంతల, రమాదేవి, రవణమ్మ, లక్ష్మీదేవి, శారద, మాధవి, లక్ష్మి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

### సమర్ధించుకోవడానికి

# అసత్యాలు చెప్పేందుకు సిగ్గునిపించడం లేదా?

**ముస్లిం కుటుంబానికి క్షమాపణ చెప్పుకుంటే ఉద్యమిస్తాం**

**ఎమ్మెల్యే దగ్గుపాటి తీరుపై యూజేఏసీ నేతలు మండిపాటు**



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలో మైనార్టీ డాక్టర్ షరీఫ్ దంపతులను అసభ్యంగా దూషించడమే కాకుండా దానిని సమర్ధించుకునేలా అసత్యాలు మాట్లాడేందుకు సిగ్గునిపించడం లేదా అని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి తీరుపై తీరుపై యూజేఏసీ నేతలు మండిపడ్డారు.ఇటీవల ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అశ్రా హాస్పిటల్ డాక్టర్ షరీఫ్ దంపతులను అసభ్యంగా దూషించిన వాయిస్ వైరల్ కావడంతో యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ సి. జాఫర్, మేయర్ మహమ్మద్ వసీం ఇతర నేతలు వారిని పరామర్శించి ధైర్యంగా ఉండాలనియునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ సి. జాఫర్, మేయర్ మహమ్మద్ వసీం లు మాట్లాడుతూ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ డాక్టర్ దంపతులపైన మాట్లాడిన తీరు అనుచిత వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయన్నారు.గతంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేలుగా కాంగ్రెస్, కమ్యూనిస్టు,టీడీపీ,వైసీపీ ఇతర నేతలు ప్రాతినిత్యం వహించారని వారంతా ప్రజల సమస్యల పైన మాట్లాడిన చరిత్ర కలిగి ఉన్నారన్నారు.అయితే అందుకు భిన్నంగా నేడు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యవహరిస్తున్న తీరును చూస్తున్నామన్నారు. ఐదు నెలల క్రితం ముస్లిం డాక్టర్ దంపతులను దూషించిన ఆడియో రికార్డును ఇప్పుడు విడుదల చేయడం అంటే రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేస్తున్నట్లుగా ఉందన్నారు.అయితే ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తన మాటలను ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పి ఉండాల్సింది పోయి ఆ పని చేయకుం డా కప్పిపుచ్చు డానికి ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. తన వాయిస్ కాదని దానిని మార్చారని చెపుతున్నారని,నివేమన్నా సెలబ్రెటీవా నీ వాయిస్ మార్చడానికి అని విమర్శించారు. అదేవిధంగా శ్రీనివాస గుప్తా ఆస్తులపైన విలువైన భూముల పైన ఎమ్మెల్యే అనుచరులు వారి పేరు చెప్పుకొని 30 మంది దాకా వాహనాలలో వెళ్లి అతి దారుణంగా దాడి చేశారన్నారు.ఆ దాడిలో గాయపడిన బాధితునికి ఇప్పటికీ ఒక చెవి వినపడటం లేదన్నారు. శ్రీనివాస గుప్తా రెవిన్యూ అధికారులకు మూడుమార్లు చలానా కట్టినప్పటికీ సబ్ డివిజన్ చేయకుండా 1943 నుండి సంక్రమించిన ఆస్తులను కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ అంశంపై ఎమ్మెల్యేకు సంబంధం లేకపోతే బహిరంగంగా తెలియజేయాలని, అదేవిధంగా డాక్టర్ షరీఫ్ దంపతులకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే తీవ్ర పరిణామాల ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇషాక్,నాయకులు దాదా ఖలందర్, జావిద్, అల్లిపీరా, ఖాజా మైనుద్దీన్ , చాంద్ బాషా, గోల్డ్ బాషా, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

### పేదల పని హక్కును కాలరాసే జీ రాం జీ పథకాన్ని ఉపసంహరించుకోవాలి - సిపిఎం



శెట్టూరు, మేజర్ న్యూస్ : నేడు శెట్టూరు మండల పరిధిలోని యాటకల్లు గ్రామంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్మికులకు కరపత్రాలని అందజేసి చట్టం మార్పు వలన జరిగే నష్టాలను వివరించిన సిపిఎం నాయకులు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్ ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం తర్వాత గ్రామీణ ప్రజలకు పని హక్కుగా వచ్చిన ఒకే ఒక చట్టం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అన్నారు. 2005లో అప్పటి కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీల ఒత్తిడితో ఈ చట్టాం తెచ్చిందని గుర్తు చేశారు. అదికూడా మన జిల్లాలోనే ప్రారంభించడం విశేషమన్నారు. వ్యవసాయ కూలీలు, పేద రైతులు, ఇతర వృత్తిదారులకు ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడిందన్నారు. ముఖ్యంగా కరువుకు నిలయమైన అనంతపురం జిల్లాలో మరింత ఉపయోగంగా మారిందన్నారు. వలసలను నివారించిందన్నారు. జిల్లాలోని దాదాపు అన్ని మండలాల్లో ఉద్యాన పంటలు పెరగడానికి ఈ చట్టమే ప్రధాన కారణమన్నారు. వీటికి తోడు గ్రామాల్లో రోడ్లు, మురికి కాలువలు, పంచాయతీ, అంగన్వాడీ భవనాల వంటి వాటిని కట్టడానికి ఈ నిధులు ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. కరోనా కాలంలో ఈ చట్టం లేకపోతే గ్రామాల పరిస్థితి దారుణంగా ఉండేదన్నారు. అలాంటి చట్టాన్ని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పేరు మార్పుతోపాటు నిధులు తగ్గించడం బాధాకరమన్నారు. ప్రస్తుత విధానాల వల్ల చట్టం మనుగడకే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఈ చట్టానికి ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇచ్చేదన్నారు. అయితే కొత్త చట్టం ప్రకారం 60 శాతం నిధులే ఇవ్వనునందన్నారు. దీనికితోడు సంవత్సరంలో 60 రోజులు పనులు పెట్టమని చట్టం చేసిందన్నారు. ఇదే జరిగితే జిల్లాలో తిరిగి ఆత్మహత్యలు, వలసలు పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణమూర్తి, మహేష్, ఉపాధి హామీ పథకం కూలీలు మంజు, అంజినేయులు, మల్లి, వెంకటేష్, శివన్న, బ్రహ్మయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆత్మకూరు మండలంలోని వాసవి కన్యకాపరమేశ్వరి మాత ఆలయంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా మంగళవారం హోమాలు, పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని ఎంపీడీఓ లక్ష్మి నరసింహ, ఎస్సై గౌతమ్, టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు, ఎం ఎస్ ఎంఈ డైరెక్టర్ వెంకటనారాయణ, నరసింహులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ అధ్యక్షులు కొండయ్య, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు కార్తీక్ ,మధుసూదన్, సురేష్, పురోహితులు ఫణి శర్మ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సారు.. రథోత్సవానికి రండి

### ఆహ్వానించిన గ్రామ పెద్దలు.

కుందుర్పి(మేజర్ న్యూస్) అత్యంత వైభవంగా జరిగే వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేందర్ బాబును మంగళవారం పలువురు ఆహ్వానించారు. మాజీ జెడ్పిటిసి రాజగోపాల్, మాజీ సర్పంచ్ పెద్దనరసింహప్ప, మాజీ ఎంపీటీసీ సజ్జల మల్లికార్జున, కుందుర్పి చెరువుకట్టకమిటీ చైర్మన్ రామ్మూర్తినాయుడు, వైస్ చైర్మన్ లోకేష్, గ్రామపెద్దలు పెద్దఓబులేష్,బేల్దారి వెంకటేశులు ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఇంటికి వెళ్ళి ఎమ్మెల్యేను కలిసి తప్పకుండా బ్రహ్మరథోత్స వానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందిస్తూ ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో సజ్జల శ్రీరాములు,మల్ల వెంకటేశులు, నరసింహమూర్తి,మరిస్వామి,పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పై కేసు నమోదు

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** తలుపుల మండలం మురళి గ్రామానికి చెందిన ఎస్వీ శివారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం కదిరి పట్టణ పోలీసులు కదిరి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, 24 వ వార్డు కౌన్సిలర్ అడ్డకుంట రాజశేఖర్ రెడ్డి పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి తెలిపారు. రాజశేఖర్ రెడ్డి వ్యక్తికి వారి కుటుంబ విషయా లలో గతంలో మనస్పర్ధలు ఉన్నాయని, దానిని మనసులో పెట్టుకొని సందర్భం వచ్చిన ప్రతిసారి తనను ఇబ్బంది పెడుతున్నాడని, ఈ క్రమంలోనే కదిరి పట్టణంలోని సాయిరాం ఫర్టిలైజర్ షాప్ వద్ద ఉండగా రాజశేఖర్ రెడ్డి, మరికొందరు వచ్చి, మద్యం మత్తులో తనతో గొడవ పెట్టుకుని తనపై దాడి చేయడం జరిగిందని, కత్తెరతో తలపై దాడి చేశారని, తనకు రక్త గాయం అయినట్లు ఫిర్యాదులో శివారెడ్డి పేర్కొన్నట్లు సిఐ తెలిపారు. శివారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి పై గతంలో కూడా చాలా కేసులు నమోదు కావడం జరిగిందని, ఆయన ప్రవర్తనలో మార్పు లేదని, ఘర్షణలకు పాల్పడుతున్నారని.. ఆయనపై రౌడీషీట్ నమోదుకు పై అధికారులకు నివేదిక పంపినట్లు సిఐ వివరించారు.

## పశుఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి.

### ఏ పశువైద్యాధికారి ప్రసాద్.



కుందుర్పి(మేజర్ న్యూస్) పశువులకు వైద్యం అందించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న పశుఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ పశువైద్యాధికారి ప్రసాద్ తెలిపారు. మండల వ్యాప్తంగా వివిధ రోగాలతో బాధపడుతున్న పశువులకు వైద్యం అందించడానికి ఈనెల 31వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా మంగళవారం బసాపురం గ్రామంలో 150 పశువులకు నట్టలనివారణ మందు అందించడం జరిగిందని, అలాగే 50 పశువులకు గర్భకోసవ్యాధులకు చికిత్సలు నిర్వహించామన్నారు. మిగిలిన పంచాయితీలలో 21న ఎర్రగుంట,22న బెస్తరపల్లి,23న తూమకుంట, 24న జంబుగుంపుల,26న కరిగానిపల్లి,27న తెనగల్లు, 28న కుందుర్పి,29న మహంతపురం, 30న మలయనూరు 31న నిజవల్లి మరియు ఎనుములదొడ్డి పంచాయితీలలో పశుఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తామని, వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈకార్యక్రమంలో పశువైద్య శాఖ సిబ్బంది మల్లికార్జున, వినయ్ కుమార్,రమేష్, హరీష్,కుజాల అపర్ణ, హిరానాయక్,అంజనప్ప, గోపాలమిత్రులు గ్రామప్రజలు పాల్గొన్నారు

## తమకు న్యాయం కావాలని దంపతుల వేడుకోలు

గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : డబ్బులు చెల్లించిన ఇంకా కావాలని వేధిస్తున్నారని, మాకు న్యాయం కావాలని దంపతులు వేడుకున్నారు. గుంతకల్లు పట్టణంలోని తిలక్ నగర్ లోని ఎల్లమ్మ తగ్గు, సర్వే నెంబర్ 159/1లో డోర్ నంబర్ 16/152 లో నివసిస్తున్న వేదవతి, ఆమె భర్త వేణుగోపాల్?తో కలిసి తమకు జరిగిన అన్యాయంపై న్యాయం చేయాలని బీసీ బ్యాక్వర్డ్ ఫెడరేషన్?ను మంగళవారం ఆశ్రయించారు. 2022 సంవత్సరంలో ఇంటి పైకప్పు నిర్మాణం అవసరాల కోసం మద్దికేర మండలానికి చెందిన నరసింహులు వద్ద నుంచి 20 లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నామని బాధితురాలు తెలిపారు. అప్పు తీసుకున్న సమయంలో తమ ఇంటిని పూర్తిగా రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చామని పేర్కొన్నారు. అయితే 40 నెలల కాలానికి గాను రూ.16 లక్షల వడ్డీ విధించి, మొత్తం 36 లక్షలు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని వేదవతి ఆవేదన వ్యక్తం చేశారు. గడువు పూర్తయిందని చూపుతూ, తమ ఇంటిని రూ.57 లక్షల రూపాయలకు స్వాధీనం చేసుకుంటామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం కోటి రూపాయల విలువైన ఇంటిని కేవలం రూ.57 లక్షలకే



తీసుకుంటామని బెదిరిస్తున్నారని తెలిపారు. మరో సంవత్సరం గడువు ఇవ్వాలని వేడుకున్నా ఎలాంటి జాలి చూపడం లేదని వేదవతి వాపోయారు. ఈ నేపథ్యంలో తమకు న్యాయం చేయాలని కోరుతూ బీసీ బ్యాక్వర్డ్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు వాల్మీకి భాగ్యలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి పప్పూరు భాషాను బాధితులు కలిసి ఆశ్రయించారు. దంపతులకు జరిగిన అన్యాయంపై న్యాయం చేస్తామని ఫెడరేషన్ సభ్యులు హామీ ఇచ్చారు.

## రహదారి భద్రత మాసోత్సవాలు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: రహదారి భద్రత మహోత్సవాలలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని విజ్ఞాన్ స్కూల్ నందు విద్యార్థులు, ఆటో డ్రైవర్స్ కు యజమానులకు రహదారి భద్రత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా పిల్లలకు రహదారి భద్రత పైన సలహాలు సూచనలి ఇచ్చారు.కదిరి ఆర్టీవో శ్రీనివాసులు మాట్లాడుతూ రహదారి సూచనలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. గుడ్ సమరిటన్ లాస్ ప్రాముఖ్యత అలాగే హిట్ అండ్ రన్ జరిగిన ప్రమాదాలలో గాయపడిన వారికి గాని చనిపోయిన వారిగాని ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం గురించి కూడా చెప్పారు. కదిరి మోటార్ వాహన తనిఖీ అధికారి వరప్రసాద్ మాట్లాడుతూ మోటార్ సైకిల్ డ్రైవర్లకు హెల్మెట్ గురించి వాటి ప్రాము ఖ్యత గురించి అలాగే కార్లలో ప్రయాణించేవారు విధిగా సీటు బెల్టు ధరించాలని, సెల్ఫోన్ మాట్లాడడం వల్ల ఎలాంటి అనర్ధాలు జరుగుతాయో అలాగే మత్తు పానీయాలు సేవించి వాహనం నడపడం వల్ల కూడా ఎటువంటి అనర్ధాలు జరుగుతాయో



వివరించారు. పిల్లలతోటి రహదారి భద్రత గురించి మాట్లాడించారు. వారి ద్వారా రహదారి జాగ్రత్తలు సూచనలు పదిమందికి తెలియ జేయాలని తెలిపారు.చివరగా ఆటో డ్రైవర్లు, యజమానులఎస్సై మల్లికార్జు న రెడ్డి మాట్లాడుతూ వాహనానికి సంబంధించిన పేపర్ లు కరెక్ట్ గా పెట్టుకోవాలని డ్రైవింగ్ లైసెన్స్ వ్యాలిడిటీ చూసుకో వాలని, అధికంగా ప్రయాణికులను తీసుకెళ్లరాదని రహదారి సూచనలు పాటించాలని ప్రమా దాల నివారించాలని సూచించారు. ఆపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో విజ్ఞాన్ చైర్మన్ మస్తాన్ వలి, సీబీఎస్ స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పారిశుద్ధ్యం డేంజర్ బెల్స్..






**పర్యవేక్షించని అధికార యంత్రాంగం**

**కాంట్రాక్టర్ అందిస్తున్న మామూళ్ల మత్తులో తూగుతున్న వైనం**

**ఆసుపత్రిలో గలీజు వ్యవహారం**

అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పారిశుద్ధ్యం డేంజర్ బెల్స్ మోగుతోంది. కనీస పర్యవేక్షణ కరువు కావడంతో ఇష్టానుసారమైన వ్యవహారంతో నిబంధనలను పూర్తిగా తుంగలోకి తొక్కి ఆసుపత్రిలో పారిశుద్ధ్యం పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. దీంతో ఆసుపత్రిలో ఉన్న రోగులకే కాకుండా ఆసుపత్రికి వచ్చే రోగుల సహాయకులకు కూడా ఇన్ఫెక్షన్లు వచ్చే తీవ్రమైన ప్రమాదం ఏర్పడింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగం నుంచి ఏకంగా రోగులకు వాడిన సిరంజిలను ఇంజెక్షన్లను వాడిన తరువాత చెత్త కుప్పలలో వేసి వాటిని యథేచ్ఛగా బయటపడవేస్తున్నారు. దీనివల్ల అనేక నూతన ప్రమాదాలు ఎదురయ్యే అవకాశం ఉందని తీవ్రమైన ఆవేదనను అదే విధంగా ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించిన ఉన్నతాధికారుల వ్యవహారం అత్యంత దౌర్భాగ్యం గా తయారైన నేపథ్యంలో కాంట్రాక్టర్ చేస్తున్న నిర్లక్ష్యాన్ని అతను అందిస్తున్న మామూళ్ల మత్తులో తూగుతున్న ఇక్కడి అధికార యంత్రాంగం చేస్తున్న నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణం అంటూ తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే రోగులకే కాకుండా వారి సహాయకులకు కూడా కొత్త కొత్త అత్యంత భయంకరమైన ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉందని తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. నిర్లక్ష్యపు నీడన వ్యవహారం కొనసాగుతున్న నేపథ్యంలోనే ఇంతటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని తీవ్రంగా ఉన్నతాధికారుల తీరుపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఏకంగా అత్యవసర వైద్య విభాగంలోని సిబ్బంది వాడిన సిరంజీలను ఇంజక్షన్ల ఇతర సామాగ్రిని ఏకంగా చెత్తబుట్టలలో వేసి ఇలా అత్యవసర వైద్య విభాగానికి అత్యంత సమీపంలో పారివేయడం అత్యంత దౌర్భాగ్యం అని వారి తీరు పట్ల తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**హెచ్చరించిన అదే నిర్లక్ష్యం..**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని వ్యవహారంపై అనేకసార్లు నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలను ప్రచురించి ఇక్కడ జరుగుతున్న అత్యంత దౌర్భాగ్యమైన వ్యవహారంపై నిత్యం కథనాలు ప్రచురిస్తున్న వారిలో ఏమాత్రం మార్పు రావడం లేదు. వారి నిర్లక్ష్యపు వ్యవహారంతో ఆసుపత్రి వ్యవహారం రోజురోజుకు అత్యంత దౌర్భాగ్యంగా తయారైందని విమర్శిస్తున్నారు. కనీస చర్యలు కరువవడంతో ఇలాంటి వ్యవహారం రోజురోజుకు పెద్ద ఎత్తున వస్తుందని విమర్శిస్తున్నారు. సంబంధిత కాంట్రాక్టర్ ఇక్కడి అధికారులకు మామూళ్ల మత్తు ద్వారా భారీ మొత్తంలో వారికి మామూలు అందజేయడంతో వారి నోటికి తాళం పడిందని బహిరంగంగా వారిని విమర్శిస్తున్నారు. ఈ వ్యవహారంపై తగిన చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.





## విద్యార్థుల సందేహాలను అధ్యాపకులు నివృత్తి చేయాలి

**-- కళాశాల తనిఖీలో జిల్లా వృత్తి విద్యాధికారి గురవయ్య శెట్టి**

రాయదుర్గం, మేజర్ న్యూస్:ద పరీక్షల సమయం దగ్గర పడుతోంది కావున విద్యార్థుల సందేహాలను అధ్యాపకులు నివృత్తి చేసి, ఉత్తీర్ణతా శాతాన్ని పెంచాలని జిల్లా వృత్తి విద్యాధికారి గురవయ్యశెట్టి సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డొక్కా సీతమ్మ మద్యాహ్న భోజనం, కమీషనర్ ఆదేశించిన మేరకు 50 రోజుల సంకల్ప ప్రణాళిక గురించి ఆయన విద్యార్థులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మితో కలిసి అధ్యాపకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇష్టంతో కష్టపడి చదివి తల్లి దండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా భవిష్యత్తులో ఉన్నత విద్యాభ్యాసం గావించి, ఉన్నత పదవులు సాధించి, ఇతరులకు ఆదర్శంగా జీవించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## అందుబాటులో
# రబీ సీజన్‌కు సరిపడా యురియా

**- జిల్లా వ్యవసాయ అధికారి రవి**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో 2025- 26 సంవత్సరానికి జిల్లాలో రైతులు సాగు చేసిన పంటలకు అవసరమైన 27,332 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి రవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20 నుండి రాబోయే 21 రోజులు వరకు 5000 మెట్రిక్ టన్నుల యూరియా కో-ఆపరేటివ్ సొసైటీలు, ఆరచవతీతీచస్కేలు, మార్క్ఫెడ్ గోదాములలో, రిటైల్, హోల్ సేల్, కంపెనీ గోదాములలో రైతులకు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు ఎక్కడ ఎరువులు కొరతలేదని, యూరియా కూడా విదేశాల నుండి అవసరమైన దిగుమతి చేసుకోవడం జరుగుతుందని, జిల్లాలో ఎక్కడ యూరియా కొరత ఉండదని తెలియజేశారు. నూతనంగా రూపొందించిన సాంకేతిక పద్ధతిలో అభివృద్ధి పరిచిన నానో యూరియా, నానో డీఏపీ ఎరువులను కూడా అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, సాంప్రదాయ ఎరువులకు ప్రత్యామ్నాయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా బస్తా పై ఉన్న ఎంఆర్పి ధర మాత్రమే చెల్లించాలని రైతులకు జిల్లా వ్యవసాయ అధికారి తెలియజేశారు. జిల్లాలో ఎరువుల డీలర్లు ఎవరైనా ఎరువులు కృత్రిమ కొరత సృష్టించిన, దారి మళ్లించిన , ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయించిన.. ఎరువుల షాపుల దుకాణాలు లైసెన్స్ రద్దుచేసి, ఎరువుల నియంత్రణ చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి రవి తెలిపారు.

# డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు

తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి రూరల్ పరిధిలోని ఆటోనగర్ లో ఉన్న పాలిటెక్నిక్ కళాశాల నందు విద్యార్థులకు డ్రగ్స్, మత్తు పదార్థాలు వాడటం వల్ల కలిగే అనర్థాలపై మంగళవారం రూరల్ ఎస్సై కాటయ్య అవగాహన సదస్సు నిర్వహించారు. గంజాయి, డ్రగ్స్ వినియోగించడం వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నట్లు తెలిపారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. **వీరాపురం లో రూరల్ పోలీసుల గ్రామ సభ :** మండల పరిధిలోని వీరాపురం ఫ్యాక్షన్ గ్రామంలో రూరల్ పోలీసులు మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. మహిళలపై నేరాలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుర్వినియోగం, ట్రాఫిక్ పై అవగాహన తదితర అంశాలకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## త్యాగరాజ నామ స్మరణతో మార్మోగిన 179 వ ఆరాధన మహోత్సవ వేదిక

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్: పట్టణం లో నియోజకవర్గ స్థాయి నాయి బ్రాహ్మణ సంఘం నాయకుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ త్యాగరాజు స్వామి 179వ ఆరాధ మహోత్సవం వేడుకలు స్థానిక త్యాగరాజ మందిరం నందు రంగ రంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మాట్లాడుతూ.. సంగీత విద్వాసుడు కర్ణాటక సంగీత రూపకర్త మా వృత్తి దైవం. కర్ణాటక సంగీతానికి త్యాగరాజు చేసిన సేవలకు నివాళిగా, ఆయన రచనలను స్మరించుకోవడానికి ఈ ఉత్సవం జరుగుతుంది. శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధ మహోత్సవ వేడుకలు జరుపుకోవడం మా అదృష్టంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు మల్లికార్జున స్వామి మోహన్ ప్రకాష్ యోగానంద పట్టణ అధ్యక్షులు ఉపాధ్యక్షులు రవి జమునాత్ సంఘం నాయకులు ఎం సి తిమ్మప్ప కొంగనపల్లి సురేంద్ర పి టి ఆర్ పల్లి హనుమంతు తో పాటు ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం



శ్రీరాములు నరసింహులు సత్యప్ప ప్రకాశ్ హిమగిరి బాబు అందిమూర్తి తిప్పేస్వామి రుద్రేశ్ సురేష్ చిన్నంపల్లి రాజు బాబు ప్రభు పల్లి అంజి సంగమేశ్ తిమ్మాపురం మంజు నారాయణ చిన్నంపల్లి వెంకటేష్ బ్రహ్మసముద్రం మండల నాయకులు నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధికార ప్రతినిధి గుడిగానపల్లి నరసింహులు రమణ వెంకటేశులు హనుమంత రాయుడు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి ఆత్మార్పణ దినోత్సవం

**-ఆర్య వైశ్యులు అధ్యక్షులు జూటూరు రమణయ్య.**

శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం వాటి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆలయ అర్చకులు చంద్రశేఖర్ శర్మ, నారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో గణపతి హోమం, వాసవి కన్యకా పరమేశ్వరి దేవి మూలవిరాట్ కు అభిషేక కార్యక్రమాల అనంతరం, వాసవి కన్యకలతో స్థానిక పాండురంగ స్వామి దేవాలయం నుంచి ప్రధాన కలశములతో ఊరేగింపుగా అమ్మవారి దేవాలయానికి చేరుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. సాయంకాలం అగ్నిగుండ ప్రవేశం, అమ్మవారి విశ్వరూప దర్శన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరు రమణయ్య, దేవాలయ కమిటీ చైర్మన్ పిన్ను శ్రీనివాస ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లంపల్లి సుదర్శన్ గుప్త, కార్యదర్శి తబ్జుల్ శ్రీనివాసులు, కోశాధికారి పిన్ను అశోక్ కుమార్, పి ఆర్ ఓ



గ్రంధే శ్రీనివాసులు, రుసుముల కమిటీ చైర్మన్ ఎనచవతీతీచస్ కృష్ణమోహన్, హరి, ప్రసాద్, వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు పోడమల రూప రాగిణి, నల్లపేట మంజు సంయుక్త, కాకుమాని కళ్యాణి, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు కలవల నాగ తేజ, ఆర్యవైశ్య సంఘం వాటి అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మహిళను అసభ్యంగా దూషించిన ఎమ్మెల్యే పై
# సుమోటో కేసు నమోదు చేయాలి

**వైసీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరానికి చెందిన ముస్లిం మహిళను అసభ్యంగా దూషించిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై జిల్లా ఎస్పీ సుమోటో కేసు నమోదు చేయాలని వైసీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వైసీపీ కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనంతపురంలో టీడీపీ దండుపాళ్యం బ్యాచ్ తిరుగుతోందని నగర ప్రజలు తమ ఆస్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 19 నెలల లో అనంతపురం నగరంలో అనేక దందాలు,దౌర్జన్యాలు,భూ కబ్జాలు, మహిళల పట్ల దూషణలు అధికామయ్యాయని విమర్శించారు.ప్రధానంగా వీటి వెనుక అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఉన్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే



అనుచరులు గంగారామ్ పై నమోదు చేసిన కేసుల మూలాలు వెలికి తీసి వాటి వెనుక ఉన్న ఎమ్మెల్యే పాత్రను బయట పెట్టాలని ఆమె డిమాండ్ చేశారు.గతంలో జూనియర్ ఎన్టీఆర్ తల్లిని తిట్టినపుడు నారా లోకేష్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతోనే.. రెచ్చిపోతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేస్తున్న దందాలు,అరాచకాలపై స్పందించి ఆ పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అతనిని సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.మరోమారు మహిళల పట్ల ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేస్తే అతని ఇంటిని మహిళలే ముట్టడిస్తామని ఆమె హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహిళా నేతలు రాధా యాదవ్,భారతి, శోభా బాయ్, ప్రసన్న, చంద్రకళ , సుగుణ పాల్గొన్నారు.

## టిడిపి నేతలను శుభ కార్యక్రమానికి ఆహ్వానించిన టిడిపి నాయకురాలు





ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:

ధర్మారం పట్టణానికి చెందిన టిడిపి నాయకురాలు పూల షమీం ఈనెల 25న తమ ఇంట జరిగే వివాహ శుభ కార్యక్రమానికి పలువురు టిడిపి ప్రజా ప్రతినిధులు, నాయకులను ఆహ్వానించారు. పట్టణంలోని 18 వ వార్డు టిడిపి ఇన్చార్జి కత్తుల బాబ్జి ఆయన సతీమణి కత్తులు సునీత ఆధ్వర్యంలో పూల షమీం హిందూపురం పార్లమెంటు సభ్యుడు బీకే పార్థసారథి, ధర్మవరశీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, టిడిపి నాయకుడు మహేష్ చౌదరిలను అనంతపురంలో ఆహ్వానించారు. షమీం కూతురు వివాహం పట్టణంలోని చిగిచెర్ల రోడ్డు నందు గల పద్మావతి కల్యాణ మండపంలో టిడిపి నాయకులు పేర్కొన్నారు.

## లోకేష్ జన్మదిన సందర్భంగా 23న పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ

గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండలం లోని మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 23న లోకేష్ జన్మదిన సందర్భంగా పేదలకు సొంతింటి కలలు నిజం చేస్తూ కూటమి ప్రభుత్వం పేదలకు పట్టాలు పంపిణీ కార్యక్రమానికి సంబంధించి సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి తహసిల్దార్ శ్రీధర్ ,ఎంపీడీవో కేశవరెడ్డి పాల్గొన్నారు మండలం నుంచి ఇల్లు పట్టాలను పంపిణీ శాసనసభ్యులు టిటిడి మెంబర్ ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి చేతులు మీదుగా మడకశిరలో లోకేష్ జన్మదిన సందర్భంగా పేదలకు ఇల్లు పట్టాలు పంపిణీ కార్యక్రమం గురించి మాట్లాడుతూ మండలంలోని ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ మాట్లాడుతూ మండలంలో ఎస్సీలకు ఎస్సీలకు స్మశాన వాటికను ప్రభుత్వ భూమిని కేటాయించాలి లేని యెడల ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు దొరవతో భూమి కొనుగోలు చేసి ఎస్సీలకు స్మశాన వాటికను ఏర్పాటు చేస్తామని



సూచించారు అందుకు రెవిన్యూ సిబ్బంది స్థలాన్ని గుర్తించాలని గుర్తు చేశారు ఈ కార్యక్రమానికి సింగల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప కే ఎన్ పల్లి సురేష్ మడకశిర ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యుడు కొంకల్లు డాక్టర్ కృష్ణమూర్తి లాయర్ శివకుమార్ ఎంపీటీసీ వనిజా శశిధర్ క్లస్టర్ ఇంచార్జ్ చిత్ర శేఖర్ ,బాలేపల్లి రాజు మాజీ ఎంపిటిసిలు నజీర్ , భోజరాజు ఇతర ఎంపీటీసీ ,భీమ్ రాజు ఏ పీ ఓ జగదీష్ డిప్యూటీ తహసిల్దార్ రామ్ గోపాల్ రెడ్డి హౌసింగ్ ఏఈ త్రిశూల్ ,వీఆర్వోలు ,పంచాయతీ కార్యదర్శులు ,ఉపాధి సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.



## సంఘాల బలోపేతమే ఈనారి కర్తవ్యం

రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : గ్రామ పరిధిలో ఉన్న మహిళా సంఘాల బలోపేతమే లక్ష్యంగా తీసుకొని ఈనారి పనిచేయాల్సి ఉంటుందని రాయదుర్గం ఏపీఎం గోవిందప్ప పేర్కొన్నారు రాయదుర్గం వెలుగు కార్యాలయంలో మంగళవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈనారి లకు రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంఘాల ద్వారా అందిస్తున్న పథకాలు శ్రీనిధి సిఐఎఫ్ బ్యాంకు లింకే స్కీమ్ ఉన్నతి తదితర అంశాలపై ప్రతి సంఘాల్లో సంఘ సభ్యులకు అవగాహన కల్పించి ఏ రకమైన ఒడిదుడుకులు ప్రతి సభ్యురాలితో చర్చించి సంఘాల్లో ప్రతినెల లావాదేవీలను వారికి తెలియజేయాల్సి ఉంటుందని ప్రతి సంఘాలకు ఒక ఈ నారి ని ఎన్నుకోవడం జరుగుతుందని వారికి సలహాలు సూచనలు అందించారు రాయదుర్గం మండల పరిధిలో 979 సంఘాలు ఉన్నాయని ఈ సంఘాలకు 99 మంది ఈనారి ని వెన్నుకున్నామని 24 సీఆర్పీలు ఉండగా నాలుగు క్లస్టర్లు ఉన్నాయని వీళ్ళందరూ క్లస్టర్ల పరిధిలో పనిచేయాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు

## పిఎస్ హెచ్‌ఎమ్‌లపై ద్వంద వైఖరి సరికాదు



కదిరి, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జీవో నెంబర్ 117ను రద్దు చేసి, 9రకాల బడులను ఏర్పాటు చేశారని అందులో మోడల్ ప్రైమరీ పాఠశాలలను ఏర్పాటు చేసి పిఎస్ హెచ్‌ఎమ్ పోస్ట్ ఏర్పాటు చేశారని, అయితే ప్రభుత్వం అనుకున్నదొకటి చేస్తున్నది మరొకటిల ఉందని పిఎస్ హెచ్‌ఎమ్ ల అధికారాలకు అనువుగా లేని రోల్ ఆఫ్పిఎస్ హెచ్ ఎం ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎంపి ఎస్ హెచ్‌ఎమ్ లు అడ్మినిస్ట్రేషన్ కు మాత్రమే పరిమితం చేయాలని, పూర్తిస్థాయి జాబ్ చార్ట్ ప్రకటించాలని,హై స్కూల్ లలో ఉన్న ప్రాథమిక తరగతులను వేరుచేసి ప్రత్యేక యుడైస్కోడు ప్రకటించాలని,రానున్న బదిలీలల్లో విల్లింగ్ ఉన్న పిఎస్ హెచ్‌ఎమ్‌లను తిరిగి స్కూల్ అసిస్టెంట్లుగా వెళ్లెందుకు వీలు కల్పించాలని, మోడల్ ప్రైమరీ స్కూల్ తనకల్లు ప్రధానోపాధ్యాయులు ఏపీఎం పిఎస్ హెచ్‌ఎమ్ ఫోరం శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు పి మహబూబ్ షరీఫ్, రాష్ట్ర అధ్యక్షులు సివి ప్రసాద్,రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షు లు బండారు సూర్యనారా యణ, ప్రధాన కార్యదర్శులు సాయి రామ్ నాయక్, రవీంద్ర నాయక్ గంగయ్య అనిత రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కారుణ్య నియామకాలు చేపట్టాలి... సిఐటీయూ



కదిరి, మేజర్ న్యూస్: కదిరి మున్సిపాలిటీ లో మృతి చెందిన, పదవీ విరమణ అయిన కార్మికుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని సిఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎల్. నరసింహులు డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో అనేక సంవత్సరాల నుంచి 30 మంది కార్మికులకు సంబంధించిన కారుణ్య నియామకాలు చేపట్టలేదన్నారు. ఇప్పటికైనా కారుణ్య నియామకాలు చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవా రం కదిరి మున్సిపల్ మేనేజర్ ఆరిఫుల్లా కు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐ టియు) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా నాయకులు మాట్లాడుతూ చనిపోయిన కార్మికుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అలాగే స్పెషల్ గ్రేడ్ నుంచి సెలక్షన్ గ్రేడ్ గా ఎంపిక అయిన కదిరి మున్సిపాలిటీలో శానిటేషన్ కార్మికుల సంఖ్య పెంచాలని కోరారు. మున్సిపల్ కార్యాలయంలో పిఎఫ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కన్సల్టెంట్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు తిరుపాల్ , జనార్దన్, బాలకృష్ణ, లక్ష్మన్న, శ్రీనివాసులు, నరసింహామూర్తి సిఐటియు పట్టణ కన్వీనర్ బాబ్జాన్ నాయకులు తాజుద్దీన్ ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ లాంగ్వేజ్ స్పెల్-బి జిల్లా స్థాయి పోటీలు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్: పాఠశాల విద్యాశాఖ ఆంధ్ర ప్రదేశ్ మార్గదర్శకాలకనుగుణంగా అనంతపురం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొత్తూరు లో ఇంగ్లీష్ లాంగ్వేజ్ స్పెల్ – బి జిల్లా స్థాయి పోటీలను నిర్వహించారు. ఇందులో జిల్లా లోని 26 మండలాల నుండి ,68 ప్రభుత్వ పాఠశాలల నుండి 115 మంది విద్యార్థులు, ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎం ప్రసాద్ బాబు పాల్గొని ఆంగ్లభాష యొక్క ప్రాముఖ్యతను వివరించి విజేతలకు, గైడ్ టీచర్లకు పాల్గొన్న ప్రతి విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి తో పాటు ఏడి మునీర్ ఖాన్, డిసిఇబి సెక్రెటరీ గంధంనేని శ్రీనివాసులు, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు అలాగే న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించిన ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో గెలుపొందిన తరగతుల వారీగా విద్యార్థులు ఈనెల 22న జరిగే జోనల్ స్థాయి కాంపిటీషన్ కు హాజరు కావలసి ఉంటుంది. 6 వ తరగతి లో ఆర్ నిఖిలేశ్వర్ ఏపీఎంఎస్ రాప్తాడు, 7 వ తరగతి ఎం వెంకటలక్ష్మి జడ్పీహెచ్‌ఎస్‌వతీచన్ గొడసలపల్లి , 8వ తరగతి టీ లిఖిత్ భార్గవ్ రైల్వే స్కూల్ గుంతకల్ , 9వ తరగతి పి సందిత ఎసఎచ్‌ఎవతీచర్ మునిసిపల్ స్కూల్ గుంతకల్, 10వ తరగతి జ్ఞాన సాయి స్వరూప్ జడ్.పి.హెచ్.ఎస్ హవాలిగి, జూనియర్ ఇంటర్మీడియట్ వై వీణ మాధురి ఏపీఎంఎస్ ఎల్లనూరు ,సీనియర్ ఇంటర్మీడియట్ నుండి ఎస్ సనానాజ్ ఏ పీ ఎం ఎస్ గార్లదిన్నె విజేతలుగా నిలిచారు.

## సేవలను కొనసాగించాలని వినతి



కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఆర్డిటి సేవలను నిరంతరాయంగా కొనసాగించాలనిఆర్డిటి డైరెక్టర్ మంచో ఫెర్రర్ కు కదిరి డివిజనవవతీచ్‌సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాంప్రసాద్ నాయక్ కోరినట్లు తెలిపారు. మంగళవారం మంచో ఫెర్రర్ ను మర్యాద పూర్వకంగా డి.ఎస్.పి బి మురళి నాయక్ తో కలిసి కలవడం జరిగిందన్నారు. అన్ని వర్గాలకు కులాలకు ఆర్డిటి సేవలు కొనసాగించాలని ధన్యవాదాలు తెలియజేసినట్లు పేర్కొన్నారు.

## చదంలో నీరు లేక ఎండిపోయిన నీటితొట్టె



రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : రాయదుర్గం మండల పరిధిలో చదం గ్రామంలో గత సంవత్సరంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లె పండుగ అనే స్కీం ద్వారా గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో రూ 38,000 రూపాయలతో పశుపక్షాదులు దాహం తీర్చేందుకు నీటితొట్టె నిర్మించారు అయితే గ్రామ సంబంధిత అధికారులు మరియు సచివాలయ సిబ్బంది గ్రామ సర్పంచ్ నిర్లక్ష్యంతో ఈ తొట్టి కీ నీరు అందించకుండా పశువులకు ఇటు గ్రామ ప్రజలకు ఇబ్బంది పెడుతున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీరందించి పరిశుభ్రపక్షాదుల నేటి దాహం తీర్చాలని గ్రామ ప్రజలు వాపోతున్నారు

## ప్రిన్సిపాల్ అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీమంత్రి పల్లె



అమడగూరు, మేజర్ న్యూస్: మండలంలోని కమ్మవారిపల్లికి చెందిన ప్రిన్సిపాల్ దేవర వేణుగోపాల్ నాయుడు గుండెపోటుతో మృతి చెందారు. రాగులపాడు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గా వేణుగోపాల్ నాయుడు విధులు నిర్వహిస్తున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి గ్రామానికి చేరుకొని మృతుని భౌతిక ఖాయం పై పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆపై మృతుడి అంత్యక్రియల్లో సైతం పాల్గొన్నారు. కుటుంబానికి అన్ని విధాలఅండగా ఉంటా మంటూ భరోసా ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో మాజీ జడ్పిటిసి శ్రీనివాసరెడ్డి, టీడీపీ యువ నాయకుడు శ్యాం బాబు, కూటమి నాయకులు వెంకటరెడ్డి ,గోవిందు, సురేంద్ర, సంజప్ప, రఘువీర, ప్రభాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, నాగేంద్ర, రాజా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ పాఠశాలను కాపాడండి

గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ పాఠశాలను కాపాడాలని విద్యార్థి సంఘం నాయకులకు కోరారు. పి.డి.ఎస్.యు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గుంతకల్ మండల తహసిల్దారు రమాదేవికి మంగళవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు నియోజకవర్గ కార్యదర్శి వి.వినోద్ మాట్లాడుతూ.. గుంతకల్ పట్టణంలోని స్థానిక రాయల్ సర్కిల్ నందు ఉన్న బలిజ కళ్యాణ మండపం వెనకాల ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలను గత ప్రభుత్వంలో మూసి వేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా అక్కడ ఉన్నటువంటి ఎంతోమంది పేద విద్యార్థులకు అనుకూలంగా 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు చదువును అభ్యసించే సమయంలో ప్రభుత్వ పాఠశాలను మూసి వేయడం జరిగిందని, ఎంతోమంది విద్యార్థులు విద్యను అభ్యసించకుండా దూరమైన పరిస్థితి అని పేర్కొన్నారు. అదేవిధంగా డాక్టర్ రాజేంద్రప్రసాద్ హైస్కూల్ నందు పేద విద్యార్థులు సంఖ్య పెరగడం వల్ల కూర్చోవడానికి రూములు కూడా సరిగ్గా లేవనీ అంతేకాకుండా చాలామంది



పేద విద్యార్థులు సీట్లు ఖాళీ లేవని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదవడానికి వెళ్తున్నారనీ అందువలన మీరు పేద విద్యార్థుల పట్ల దయవుంచి అక్కడ ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలను తక్షణమే పునః ప్రారంభించి డాక్టర్ రాజేంద్రప్రసాద్ హై స్కూల్ కు 9వ తరగతి 10వ తరగతి విద్యార్థులను ఇక్కడికి ప్రమోట్ చేసే విధంగా చూడాలని పి.డి.ఎస్.యు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు రాజేష్, పవన్, జగన్, సాయి, పవన్ వైభవ్, ప్రభ, ప్రదీప్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సచివాలయ హెల్త్ కార్యదర్శి అకాల మరణం అత్యంత విషాదకరం

- సచివాలయ ఉద్యోగి మరణం పై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలి
- అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా



**ధర్మవరం రూరల్, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ జిల్లా కడపలోని గన్నవరం సచివాలయంలో విధులు కొనసాగిస్తున్న హెల్త్ సెక్రెటరీ విజయకుమారి (42) అకాల మరణం అత్యంత విషాదకరమని ఏపీ విలేజ్ అండ్ వార్డ్ సెక్రెటేరియట్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పులిబండ్ల నర్సింహారావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వసంతకాలంలో ఎండుటాకులు రాలినట్లు యువ ఉద్యోగులైన స్వర్ణ ఉద్యోగులు మృత్యువాత పడుతుండడం విషాదకరమని తెలిపారు. స్వర్ణ గ్రామ, వార్డు ఉద్యోగులపై అతిగా పెరిగిన పని భారం, ఒత్తిడి వల్లే ఇటువంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి పని భారం తగ్గించేలా తక్షణమే చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అలాగే స్వర్ణ ఉద్యోగుల మరణాలపై సిటింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని తమ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. సర్వీస్ రూల్స్ అండ్ ప్రమోషన్ల విధానాలకు ఏర్పాటుచేసిన మంత్రుల ఉప కమిటీ ఈ అంశాలతో పాటు మరణాలపై కూడా దృష్టి సారించి తక్షణ చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. మరణించిన ఉద్యోగుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామ, వార్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి



**అనంతపురం రూరల్, మేజర్‌న్యూస్ :** ఈనెల 21, 22, 23 తేదీలలో నిర్వహించే భారత జాతీయ మహిళా సమాఖ్య జాతీయ కౌన్సిల్ సమావేశాలు జయప్రదం చేయాలని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పార్వతి ప్రసాద్, పద్మావతి పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో జాతీయ కౌన్సిల్ సమావేశాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ సమాజంలో స్వేచ్ఛ సమానత్వం సాధికారత లను కాంక్షిస్తూ మహిళా సమాఖ్య దశాబ్దాలుగా పోరాడుతుందన్నారు. సామాజిక స్థితిగతులలో మహిళలు ఎదుర్కొంటున్న కుటుంబ సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక అసమానతలను అధిగమించేందుకు, మహిళలకు 33 శాతం రిజర్వేషన్, ఆహార భద్రత ,విద్య వైద్య ఉపాధి అవకాశాల కోసం, మద్యపాన నిషేధం మహిళల హక్కులు చట్టాలు కోసం మహిళా సమాఖ్య ఉద్యమాలు కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు కమ్మక్క, నగర అధ్యక్ష కార్యదర్శులు యశోద, జానకి, లక్ష్మీదేవి, సారంబి, మమత, జూనియర్, జానకి, హసీనా, అరుణ, లీల తదితరులు పాల్గొన్నారు.

## క్యాట్ ఒలంపియాడ్ రెండవ లెవెల్ ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి



**అనంతపురం విద్య, మేజర్‌న్యూస్ :** క్యాట్ ఒలంపియాడ్ రెండవ లెవెల్ ఫలితాలలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన శ్రీ చైతన్య విద్యార్థులు అత్యధికంగా క్యాష్ ప్రైస్, గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్లు గెలుచుకున్నారని శ్రీ చైతన్య విద్యాసంస్థల అనంతపురం జోన్ ఏజీఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. స్థానిక కమ్మభవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రాలలో నిర్వహించిన క్యాట్ ఒలంపియాడ్ రెండవ లెవెల్ ఫలితాలలో 1000ల క్యాష్ ప్రైజ్‌ను 214 మంది విద్యార్థులు, 2000 రూపాయల క్యాష్ ప్రైజ్‌ను 6 గురు విద్యార్థులు మొత్తంగా 220 మంది విద్యార్థులు 2,26,000 రూపాయలను క్యాష్ ప్రైస్, గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్స్ గెల్చుకొని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచారని తెలియజేశారు. అంతేకాకుండా 761 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్, 736 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారని అన్నారు. అత్యంత అనుభవం కలిగినటువంటి ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు కఠోర సాధన చేయడం వల్ల ఇలాంటి అత్యద్భుతమైన ఫలితాలను శ్రీ చైతన్య స్కూల్ సాధించగలుగుతోందన్నారు. ఇంతటి ఘనవిజయానికి కారకులైన విద్యార్థులను ఏజీఎం సుబ్బారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఘన విజయానికి కారకులైన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘన విజయాలను సాధించడం ఒక్క శ్రీ చైతన్య విద్యాసంస్థలకే సాధ్యమవుతుందని పునరుద్ఘాటించారు. ఈ అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపల్స్, కోఆర్డినేటర్స్, డీన్ లు, ఇన్చార్జులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం చేయాలి

**ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల డిమాండ్**



**అనంతపురం రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వరం న్యాయం చేసేలా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం విజయవాడలోని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్రంలోని 26 జిల్లాల ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అనంతపురం జిల్లా సభ్యుడు నెరిమెట్ల ఎల్లన్న మాట్లాడుతూ.. ప్రభుత్వాలు, అధికారులు అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, 41 సీఆర్పీసీ నోటీస్ ఇవ్వకూడదని సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు.. ప్రతి జిల్లాకు స్పెషల్ డీఎస్పీని నియమించి అట్రాసిటీ కేసులు త్వరితగతన నేర నిరూపణ పత్రం కోర్టులో సకాలంలో దాఖలు చేయాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు.. ఆ వర్గ ప్రయోజనాలకే వినియోగించాలని, విదేశీ ఉన్నత విద్యను, బీఎవన్ ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీల భూమూల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నియమించి తొందరగా పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లాలని సమావేశంలో తీర్మానించినట్లు ఎల్లన్న తెలిపారు.

## జగన్‌ను కలిసిన మహిళా అధ్యక్షురాలు



**తనకల్లు, మేజర్‌న్యూస్ :** వైసీపీ కదిరి నియోజకవర్గ మహిళా విభాగపు అధ్యక్షురాలు కనుమల విజయలక్ష్మి మంగళవారం తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, మహిళా విభాగ కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై ఆమె వివరించారు. మహిళల పాత్ర పార్టీకి కీలకమని జగన్ పేర్కొంటూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ భేటీలో యువ నాయకులు వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలి : ఎస్పీ సతీష్ కుమార్



**తనకల్లు, మేజర్‌న్యూస్ :** పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల బాధ్యతగా వ్యవహరించి న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్ సూచించారు. మంగళవారం తనకల్లు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులు, కేసుల పురోగతిని పరిశీలించి, ఫిర్యాదులను సీరియస్‌గా తీసుకోవాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేయాలని, రాత్రి గస్తీలు పెంచి నేరాలను నియంత్రించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శివనారాయణ స్వామి, సీఐ నాగేంద్ర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ పై దాడి దారుణం




**అనంతపురం రూరల్, మేజర్‌న్యూస్ :** ఆటో డ్రైవర్ చీమలదిన్నే మహర్షిపై దాడి అమానుషమని రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.లింగమయ్య తీవ్రంగా ఖండించారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో లింగమయ్య మాట్లాడుతూ.. రోడ్డుపై నిలబడి ఉన్న వ్యక్తికి ఆటో తగిలిందన్న చిన్న కారణంతో, గుంటుపల్లికి చెందిన ఆటో డ్రైవర్? చీమలదిన్నే మహర్షి నీ కొందరు బోట్లగూడూరుకు చెందిన వ్యక్తులు స్తంభానికి కట్టేసి, పశువును కొట్టినట్లుగా విచక్షణ రహితంగా కొట్టడం అత్యంత దారుణం అన్నారు. అనంతరం రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు జిల్లా కార్యదర్శి సి.నాగప్ప, సివి హరికృష్ణలు మాట్లాడుతూ మహర్షి పై కిరాతక చర్యలకు పాల్పడిన వారిపై తక్షణమే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ కాలనీ సిపిఐ కార్యదర్శి చిన్న నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ను కలిసిన వెన్నపూస రవీంద్రారెడ్డి



**అనంతపురం రూరల్, మేజర్‌న్యూస్ :** వైయస్‌ఆర్‌సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మంగళవారం తాడేపల్లిలోని ఆయన నివాసంలో వైఎస్‌ఆర్‌సీపీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి.. పార్టీ బలోపేతం కోసం మరింత కష్టపడి పని చేయాలని జగన్ రవీంద్రారెడ్డికి సూచించారు.



# పొదుపు సంఘాల జనరల్ బాడీ మీటింగ్

**హిందూపురం, మేజర్‌న్యూస్ :** సంవత్సరానికి ఒకసారి నిర్వహించే పొదుపు సంఘాల జనరల్ బాడీ మీటింగ్‌ను 17వ వార్డులో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ 6వ క్లస్టర్ ఇన్‌చార్జ్ ఎండిఎస్ ఇందద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు పురుషులతో సమానంగా స్వేచ్ఛగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలనే దూడ సంకల్పంతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలను స్థాపించారని పేర్కొన్నారు. ఈ డ్వాక్రా సంఘాల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోటి మందికి పైగా మహిళలు లబ్ధి పొందారని తెలిపారు. అలాగే, స్థానిక వార్డులోని డ్వాక్రా సంఘాల మహిళలు నెలవారీగా నిర్వహించే సభలను సౌకర్యవంతంగా నిర్వహించుకునేందుకు, సొంత నిధులతో కమ్యూనిటీ హాల్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మహిళల ఆర్థిక సాధికారత కు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మెప్మా అధికారి గంగులయ్య టీడీపీ డ్వాక్రా సంఘం మహిళా అధ్యక్షురాలు విజయ లక్ష్మి, సంఘాల సభ్యులు, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### అధికారం కోల్పోయామని జీర్ణించు కోలేక

# అలజడులు సృష్టించే కుట్ర చేస్తున్న వైసీపీ నాయకులు.

**-రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ.**

మడకశిర, మేజర్ న్యూస్:యన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ ఆనందోత్సహాల మధ్య జరుపుకుంటుంటే వైసీపీ నేతలు మాత్రం ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టి ప్రజలను భయభ్రాంతుల్ని చేసేందుకు హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నారని రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ తెలిపారు. స్థానిక పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మంగళవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం అల్లీపూడి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, బీసీ నేత లాలం బంగారయ్యను వైసీపీ నేతలు అతి కిరాతకంగా హత్య చేశారన్నరన్నారు.,అధికారం కోల్పోయామని జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు రాష్ట్రం లో అలజడులు సృష్టించే కుట్రలు చేస్తున్నారన్నారు. అది ఒక రాజకీయ పార్టీ అనేది మరచిపోయి డైలాగ్స్ రప్పా రప్పా అంటూ దాడులకు జగన్ రెడ్డి పార్టీ నాయకుల కుట్రగా ఆయన పేర్కొన్నారు., బడుగు, బలహీన వర్గాలపై వైసీపీ నేతలు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వైసీపీ నేతలకు బీసీలంటే గిట్టదు, అంచలంచెలుగా ఎదిగి గుర్తింపు



తెచ్చుకుంటున్న బీసీ నేతలను అణచివేయడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైసీపీ నేతలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. తప్పు చేసిన వారిని ఎవరినీ వదలిపెట్టేదిలేదని, వైసీపీ హయాంలో జగన్ అండతో వైసీపీ నేతలు బీసీలపై రెచ్చిపోయారన్నారు. ఇప్పుడు కూడా అదే ధోరణితో వైసీపీ నాయకులు వ్యవహరిస్తున్నారన్నారు. వైసీపీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రాజ్యాంగం ఇచ్చిన 34% శాతం రిజర్వేషన్లలో కోత పెట్టడం వల్ల 16,800 బీసీ ప్రతినిధులు రాజ్యాంగబద్ధమైన పదవులకు దూరమయ్యారన్నారు. బీసీ సబ్ ప్లాన్ నిధులు రూ. లక్ష కోట్లు దారిమళ్లించారని, ఆదరణ రద్దు చేశారన్నారు. బీసీలకు ఆర్థికంగా నష్టం కలిగించారన్నారు.రాజకీయ ప్రాతినిధ్యాన్ని దెబ్బతీసి ఇప్పుడు బీసీలపై వేధింపులకు వైసీపీ నాయకులు పాల్పడుతున్నారు.గత వైసీపీ పాలనలో బీసీలకు జరిగింది అడుగడుగునా అవమానమేననీ,మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లా ప్రొద్దుటూరులో చేనేత వర్గానికి చెందిన నందం సుబ్బయ్యను రోడ్డు మీదే అత్యంత కిరాతకంగా హత్య చేశారన్నారు. అమర్ నాథ్ గౌడ్ ను నడిరోడ్డుపై పెట్రోల్ పోసి నిప్పంటించి చంపారన్నారు. జగన్ మోహన్ రెడ్డి కుల రాజకీయాలను బీసీ రాజకీయంగా నాశనం చెయ్యాలి అని పూనుకున్నాడన్నారు. ఇలాంటి కుట్రలు పాల్పడుతున్న వైసీపీ శాశ్వతంగా అధికారానికి దూరం చేయవలసిందిగా ప్రజల కు రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ విజ్ఞప్తి చేశారు.

# కన్నుల పండువగా ఆత్మార్పణ దినోత్సవం



▶ మారుమోగిన వాసవినామం

**కుందుర్పి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పి లోకన్యాక కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రీవాసవికన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ



దినోత్సవవేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణాటకలోని కోలార్ వాస్తవ్యులు దవసం సిద్దేశ్, రాఘ వేందర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతం అభిషే కం, హోమకార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్ల కిలో ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రత్యేక పూజాలు నిర్వహిశీచారు. జై వాసవి అంటూ వాసవి నామంతో అనేకమంది భక్తులు పాల్గొని దేవి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో మండలంలోని ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## రూ.87లక్షల916ల నిధులు దుర్వినియోగం... ప్రజా వేదికలో నిర్ధారణ



బొమ్మన హాల్, మేజర్ న్యూస్ : మండల ప్రజా పరిషత్ ఆవరణములో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ లో భాగంగా మంగళవారం అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ప్రజా వేదిక కార్యక్రమంలో మండలములోని 19 గ్రామ పంచాయతీలలో 2024-2025 సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పంచాయతీలు వారిగా సామాజిక బృందం విచారణ నివేదికలు చదివి వినిపించారు. బొమ్మనహాల్ ఎంపీపీ ముల్లంగి నాగవేణి అధ్యక్షతన ప్రజా వేదిక నిర్వహించారు. ఇందులో రూ. 87వేలు916నిధులు దుర్వినియోగం అయినట్లు నిర్ధారించారు. ఉపాధి హామీ పథకంలో పలు గ్రామ పంచాయతీలో నూరు రోజులు పన్నులు కల్పించలేదని సామాజిక తనిఖీలు వెల్లడయ్యాయి. బినామీ పేర్లతో నిధులు దుర్వినియోగమయ్యాయి. ఉపాధి కూలీలు పనులు చేసే చోట కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని సామాజిక తనిఖీల్లో నిర్ధారణ జరిగింది. కూలీలకు కనీసం తాగడానికి నీళ్లు కూడా పనులు చేసే చోట కల్పించలేదు. కొన్ని పంచాయతీలలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఇష్ట రాజ్యాంగ అక్రమాలకు పాల్పడ్డారు. పనులు చేసే సమయంలో పనులకు ఉపాధి కూలీలు రాకపోయినా అటెండెన్స్ చేసుకొని కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్లు స్వాహా చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు ముల్లంగి నారాయణస్వామి, డి వివో శ్రీనివాసులు, బొమ్మనహాల్ ఎంపీడీవో విజయభాస్కర్, ఉపాధి హామీ ఏపీవో లక్ష్మీకాంత్ బాయి, ఐకెపి ఎపిఓ గంగన్న, వివిధ పంచాయతీలకు సంబంధించి ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాకొడికి పాఠశాల రూపురేఖలు మార్చిన ఉపాధ్యాయుడు బద్దే నాయక్

**ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్న మాస్టారు బద్దే నాయక్**



శెట్టూరు, మేజర్ న్యూస్ : సాధారణంగా పండుగ సెలవులు వస్తే చాలు అందరూ విశ్రాంతి కోరుకుంటారు, కుటుంబంతో గడపాలని ఆశిస్తారు. కానీ ఓ ఉపాధ్యాయుడు మాత్రం ఆ 9రోజుల సంక్రాంతి సెలవులను బడి బాగు కోసం, పిల్లల చదువుల కోసం వెచ్చించారు. ఆయనే శెట్టూరు మండలం మాకొడికి పాఠశాల అభివృద్ధి ప్రధాత, ఉపాధ్యాయులు శ్రీ బద్దే నాయక్. మాకొడికి పాఠశాల అభివృద్దే లక్ష్యంగా పెట్టుకున్న బద్దే నాయక్, సంక్రాంతి సెలవుల్లో ఇంటికి పరిమితం కాలేదు. పాఠశాలనే తన ఇల్లుగా మార్చుకున్నారు. విద్యార్థులే తన కుటుంబంగా భావించారు. పాఠశాల అభివృద్ధిలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ నిధులు కీలక పాత్ర పోషించాయి. ఈ నిధుల సహకారంతో ?పాఠశాల ఆవరణ మొత్తం టైల్స్ వేయించి, దుమ్ము ధూళి లేకుండా ఎంతో సుందరంగా, శుభ్రంగా తీర్చిదిద్దారు. ?1నుండి 5వ తరగతి గదుల గోడలపై విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా, ఉపయోగపడే పదాలను, చిత్రాలను వేయించారు. దీంతో తరగతి గదులు ఇప్పుడు లర్నింగ్ వాల్స్ లా మరి విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. ఈ విషయాలను ఎంఈఓ శ్రీధర్, జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు దృష్టికి తీసుకెళ్లగా స్వయంగా జేడీ బద్దే నాయక్ కి ఫోన్ చేసి, సెలవుల్లో కూడా పాఠశాల కోసం పనిచేస్తున్నందుకు ప్రత్యేకంగా అభినందించారు. తన సొంత పనులను పక్కనపెట్టి, పాఠశాల కోసం, పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న బద్దే నాయక్ ని మాకొడికి గ్రామస్తులు, తల్లిదండ్రులు వేనోళ్ళ కొనియాడుతున్నారు.

## ఎక్సైజ్ కేసుల్లోని వాహనాలకు వేలం

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఉరవకొండ ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో పట్టుబడిన వాహనాలకు వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ రవిచంద్ర తెలిపారు. బుధవారం వాహనాల వేలానికి సంబంధించి వివరాలను ఎక్సైజ్ సీఐ రవిచంద్ర వెల్లడించారు. పలు కేసుల్లో పట్టుబడిన రెండు ద్విచక్ర వాహనాలతో పాటు ఒక టాటా సుమో వాహనానికి ఈ నెల 23వ తేదీ (శుక్రవారం) 11గంటలకు వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ఆధార్, పాన్ కార్డ్ తో హాజరు కావాలని తెలిపారు. రూ. 3వేల ధరావతు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని సూచించారు.

# తూకం స్కేల్ కు సీలు

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలంలోని అన్ని షాపుల యజమానుల తూకం చేసే స్కేలకు మంగళవారం తూనికలు, కొలతల శాఖ అధికారులు సీల్ వేశారు. మండల వ్యాప్తంగా ఉన్న కిరాని దుకాణాలు, చికెన్ సెంటర్లు, అన్ని వ్యాపార సంస్థలకు చెందిన స్కేల్ కు సీలు వేసి రసీదు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు డివిజన్ తూనికల కొలతల శాఖ అధికారి వై జి శంకర్, తూనికల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## జేఎన్టీయూఏ ఫలితాలు విడుదల..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం పరిధిలో నిర్వహించిన ఫరిక్షాలు ఎం.టెక్. (ఆర్ 21). రెగ్యులర్, సప్లిమెంటరీ పలితాలు, ఎమ్మెస్సీ మూడవ సెమిస్టర్. (ఆర్ 21) రెగ్యులర్ మరియు సప్లిమెంటరీ, ఎమ్మెస్సీ నాలుగవ సెమిస్టర్.(ఆర్ 21), (ఆర్ 20) సప్లిమెంటరీ ఫలితాలను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఆదేశాలతో విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య వి. నాగ ప్రసాద్ నాయుడు, కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య ఎ.పి. శివ కుమార్, అడిషినల్ కంట్రోలర్స్ ఆచార్య జి.శంకర్ శేఖర్ రాజు, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఎం. అంకారావు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా ఫలితాల కోసం జేఎన్టీయూఏ వెబ్ సైట్ ను సంప్రధించాలని తెలిపారు

### ఇన్చార్జ్ కలెక్టర్ అహుడ వైస్ చైర్పర్సన్ శివ నారాయణ శర్మను సన్మానించిన జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం ఇన్చార్జి కలెక్టర్, అహుడ వైస్ చైర్పర్సన్ శివ నారాయణ శర్మ బదిలీపై వెళ్తారని ఊహించలేదని జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు అన్నారు. మంగళవారం అనంతపురం అహుడ కార్యాలయంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో అహుడా వైస్ చైర్పర్సన్ శివ నారాయణ శర్మను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి దుశ్యాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పొదిలి బాబురావు ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జనసేన నాయకులు వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు.




## అనంతలో వీధి కుక్కల బెడద నివారిస్తాం...

### నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి

అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : అతి త్వరలోనే అనంతనగరంలో వీధి కుక్కల బెడద నివారిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి అన్నారు. మొదటి విడతలో 835 ఆపరేషన్లు జరగగా.. ఈనెల 927 కుక్కలకి ఆపరేషన్లు జరిగాయని, మరి కొద్ది రోజుల్లో అన్ని డివిజన్లో ఉన్న వీధి కుక్కలకు ఆపరేషన్లు చేయిస్తామన్నారు. మార్చి లోపు లక్ష్యాన్ని చేరుకునే విధంగా కృషి చేస్తామని కమిషనర్ బాలస్వామి తెలిపారు.

## క్యాన్సర్ బాధితుడికి నిత్యసురభి ఆర్థిక సహాయం..

అనంతపురం విద్య మెజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డా. ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో క్యాన్సర్ బాధితుడికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. శ్రీ సత్య సాయి జిల్లా ముదిగుబ్బ మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన పెద్ద లింగమయ్య అనే 65 ఏళ్ల వ్యక్తి సంవత్సరం నుంచి క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. ఈ విషయం నిర్మలమురళి దృష్టికి రావడంతో సాయి ఆదిత్య కన్స్ట్రక్షన్ అధినేత పురుషోత్తమ మురళీకృష్ణ కి తెలిపారు. పురుషోత్తమ మురళీకృష్ణ ఈ క్యాన్సర్ బాధితుడికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించటానికి సహకరించారు. మంగళవారం పుట్టినిల్లు ఆశ్రమంలో పురుషోత్తమ మురళీకృష్ణ చేతుల మీదుగా బాధితుడికి రూ.10 వేలు సహాయం అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. అవసరంలోనూ ఆపదలో ఉన్నవారికి ప్రతి




ఒక్కరూ సహాయం చేయాలని కోరారు. సాయి ఆదిత్య కన్స్ట్రక్షన్ అధినేత పురుషోత్తమ మురళీకృష్ణ నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ కు సహకరిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువత సంఘాలుగా ఏర్పడి దేశ పురోగతిలో తోడ్పడాలి..

### కసాపురం స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి..

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : గుంతకల్ నియోజకవర్గం స్థానిక కసాపురం గ్రామంలో కేంద్ర యువజన, క్రీడ మంత్రిత్వ శాఖ అయిన మేరా యువ భారత్ అనంతపురం శాఖ ఆధ్వర్యంలో కసాపురం గ్రామంలో యువతతో మై భారత్ యువ మండల వికాస్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కసాపురం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా విచ్చేసి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ.. భారతదేశం అభివృద్ధి చెందాలంటే యువత తమ విద్యార్థి దశ నుండే చైతన్యవంతులు కావాలని తాము ఎంచుకున్న రంగంలో ఇష్టంతో పనిచేసే ఆ రంగంలోనే ఉన్నత స్థితికి చేరుకోవాలని యువత ప్రతి ఒక్కరు సమిష్టి కృషితో దేశ పురోగతి లో పాలుపంచుకోవాలని భారత ప్రభుత్వం యువత, క్రీడా మంత్రిత్వ శాఖలతో మన గ్రామీణ ప్రాంతాలలో ఉన్న యువత సంఘాలుగా ఏర్పడి ఈ మై భారత్ శాఖతో అనుబంధమై కేంద్ర



మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరిచే పథకాల గురించి అవగాహన కలిగి ఉండాలని ఐదు రోజులపాటు కసాపురం గ్రామంలో యువతలో అనేక సామాజిక అంశాలపై చైతన్యం కలిగించే విధంగా ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు కృషి చేసినందుకు గాను వారిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, జనసేన నాయకులు రాయల్ రంగా, కసాపురం యూత్ అసోసియేషన్ సభ్యులు వంశీ రాయల్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగులపై వైసిపి హత్యా రాజకీయం...

### తీవ్రంగా ఖండించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీర శైవ లింగాయత వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ స్వప్న

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలందరూ సంక్రాంతి పండుగను ఎంతో సంబరంగా జరుపుకుంటుంటే.. జీర్ణించుకోలేని వైసిపి తుని నియోజకవర్గ కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు బిసి నేత లాలం బంగారయ్యను వైసీపీ నేతలు అతి కిరాతకంగా హతమార్చారు. వైసిపి బడుగుల హత్య రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీర శైవ లింగాయత వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ స్వప్న అన్నారు. మంగళవారం అనంతపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 19 నెలల కాలంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన తీసుకెళ్తుంటే జీర్ణించుకోలేని వైసిపి నాయకులు హత్యా రాజకీయాలకు చేరలేపేరన్నారు. అధికారం కోల్పోయామన్న కడుపు మంటతో అలజడులు సృష్టించే కుట్ర చేస్తున్నారని.. రప్ప రప్ప అంటూ పిలుపునిచ్చి దాడులకు ఆ పార్టీ అధిష్టానమే ప్రోత్సహిస్తుందని స్వప్న ఆరోపించారు. వైసీపీ హయాంలో స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు రాజ్యాంగం ఇచ్చిన 39 శాతం రిజర్వేషన్లు కోత పెట్టడం వల్ల 16,800 మంది బీసీలకు ప్రతినిధులు రాజ్యాంగబద్ధమైన పదవులకు దూరమయ్యారు.

లిబీసీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్ళించారులి

వైసిపి హయాంలో సొంత జిల్లా అయిన ప్రొద్దుటూరులో చేనేత వర్గానికి




చెందిన నందన్ సుబ్బయ్యను రోడ్డుమీద అతికిరాతకంగా హత్య చేశారు, అమర్నాథ్ గౌడ్ ని పెట్రోలు పోసి నిప్పంటించారు, పల్నాడులో జల్లయ్య యాదవ్, తోట చంద్రయ్య లాంటి వందలాదిమంది బీసీలను హత్య చేశారు. అయ్యన్నపాత్రుడు, సబ్బం హరి, పల్లా శ్రీనివాస్ వంటి నేతల భవనాలను కూల్చేశారు, తోటలను నరికేశారు. అచ్చం నాయుడు, కొల్లు రవీంద్ర పై అక్రమ కేసులు పెట్టి వేధించారు, బీసీ మహిళా నేతలను కూడా విడిచిపెట్టలేదు ఆదిరెడ్డి భవాని, గౌత శిరీష, పంచమర్తి అనురాధ వంటి నేతలపై జగన్ సోషల్ మీడియా మూక వ్యక్తిత్వ హననానికి తెగబడిందిలికానీ ఒకరు మీద కూడా చర్యలను తీసుకోలేదు ఎందుకంటే బాధితులు బీసీలు. బీసీలకు దక్కాల్సిన 75,760 కోట్లు సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి ఎనిమిది వేల ఎకరాల ఆన్ సైడ్ భూములను లాక్కొని ఉపాధిని దెబ్బతీశారు. విద్య నైపుణ్యం పారిశ్రామిక రాయితీలు ఆదరణ వంటి పథకాలను రద్దుచేసి వివిధ వృత్తుల చేసుకునే బీసీ కుటుంబాల పొట్టగొట్టి వారి భవిష్యత్తును అంధకారం చేశారని మండిపడ్డారు.